

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

16లో...


# కరీంనగర్ వార్త

శనివారం 22, అక్టోబర్ 2022 | 16 పేజీలు




## జాబ్స్ మాఫియాలో ఆ నలుగురు

### ఆర్ఎఫ్సిఎల్ కుంభ కోణంలో అధికార పార్టీ నేతలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సిఎల్) జాబ్స్ మాఫియాలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని నలుగురు నాయకులే కీలకమని తెలుస్తోంది. ఆర్ఎఫ్సిఎల్లో జరిగిన ఉద్యోగాల కేటాయింపు కుంభ కోణంలో నలుగురి పాత్రే కీలకమని ఈ ప్రాంతంలోని వివిధ పార్టీల నాయకులు భావిస్తున్నారు. ఈ నలుగురు కూడా అధికార టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కావడం గమనార్హం. ఇందులో గుండు రాజు, గోపగాని మోహన్ గౌడ్ వీరద్దరూ కూడా గత మున్సిపల్ ఎన్నికల్లో తెరాస పార్టీ జెండాపై పోటీ చేసి ఓడిపోయారు. కాగా మిగిలిన వారిద్దరిలో ఒకరు టిక్కెట్టు కోసం చివరి నిమిషం వరకు ఎదురు చూసి టిక్కెట్ దక్కకపోవడంతో తెరాసా తిరుగుబాటు అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో గెలుపొందిన తరువాత కొంత కాలానికి మళ్లీ కారెక్కాడు ఆ నాయకుడే కావడం ఇక్కడ చర్చనీయాంశం అవుతుంది. 2వ పేజీలో...



- వ్యాధుల నుంచి రక్షణకు దోహదం
- అధిక రక్తపోటును నివారిస్తుంది
- భగ్గుమంటున్న శీతాఫలం ధరలు
- డజను రూ.500

## కంటి చూపు మెరుగుకు.. సీతాఫలం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ఆరోగ్యానికి శ్రీరామరక్ష సీతాఫలం. ఈ పండులో శరీరానికి మేలు చేసే పోషకాలు దాగుంటాయని పూర్వీకులు, పెద్దలు చెబుతుండేవారు. శీతా కాలంలో లభించే ఈ రుచికరమైన పండును చాలా మంది ఇష్టంగా తింటారు. గతంలో ఇండ్లలో పండే సీతాఫలం పంట రానురానూ అంతరించి పోయాయి. సాధారణంగా ఇండ్ల పరిసరాల నుంచి కొండ ప్రాంతాల్లో, అడవి మార్గాల్లో ప్రస్తుతం శీతాఫలం లభిస్తుంది.



2 లో..



2లో...

### గ్రామీణ స్థాయిలో ఉన్నత విద్య అందించడమే

## ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి, ప్రభాతవార్త :** గ్రామీణ స్థాయి విద్యార్థులకు మెరుగైన ఉన్నత స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### శాంతియుత సమాజమే

## పోలీసుల లక్ష్యం

- పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం
- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి
- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- అమరవీరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి
- జిల్లా ఎస్పీ సింధూ శర్మ
- పోలీసు అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విధి నిర్వహణలో, దేశ రక్షణకోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. పోలీసు ప్రదాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ జి.రవి, జిల్లా ఎస్పీ సింధూ శర్మ, పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ సింధూ శర్మ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనమన్నారు.



2లో...



### విద్యార్థులు ఆంగ్ల పదాలు ధారాళంగా

## చదివేలా చూడాలి

### మన ఊరు - మన బడి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



8 లో..

**చందుర్తి, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఆంగ్ల పదాలు ధారాళంగా చదివే విధంగా ఉపాధ్యాయులు చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. చందుర్తి మండలంలోని జోగాపూర్, మూడపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తనిఖీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త :

మండలంలోని మహాత్మానగర్ పంచాయితీ పరిధిలోని శ్రీచైతన్య కాలేజీ ఎదురుగా రాజీవ్ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బెజ్జంకి మండలం చీమలకుంటపల్లికి చెందిన అశోక్ ద్విచక్రవాహనంపై పని నిమిత్తం కరీంనగర్‌కు బయల్దేరాడు. శ్రీ చైతన్య కాలేజీ వద్దకు రాగానే వెనుక నుంచి వస్తున్న లారీ వేగంగా బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో అశోక్ కిందపడగా అతడి కాళ్లపై నుంచి లారీ వెళ్లింది. దీంతో అతడి కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. వెంటనే స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని 108 సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని 108సిబ్బంది చిరంజీవి, శ్రీనివాస్ క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎల్ఎండీ పోలీసులు ప్రమాధంపై దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా ఆర్ఎపీ సంఘ అధ్యక్షునిగా రవీందర్‌రెడ్డి

తిమ్మాపూర్,ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లా ఆర్ఎంపి,పిఎంపీ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా పొరండ్ల కి చెందిన కాసం రవీందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కరీంనగర్ లో జిల్లా అసోసి యేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైంది. అసోసి యేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెన్న మాధవుని నరసింహారాజు, కోశాధికారిగా యాదగిరి సంపత్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొంతుల మనోహర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో అసోసియేషన్ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాబోవు రోజుల్లో అసోసియేషన్ నూతన భవన నిర్మాణ ఏర్పాటుతో పాటు సంఘంలోని సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు తాము కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తెలిపారు. జిల్లా సంఘ పటిష్టతకు అందరూ సహకరించాలని కోరారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తోపాటు కోశాధికారులను అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు బెజ్జంకి రవీందర్, మిట్టపల్లి రాజమౌళి, జిల్లా ప్రతినిధులు, అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలకు స్పందించకండి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



అపరిచిత వ్యక్తుల నుంచి తమ సెల్‌ఫోన్లు, మెయిల్స్‌కు వచ్చే సందేశాలకు స్పందించ వద్దని, సైబర్ క్రైమ్‌లపై, షీ టీమ్‌పై, డయల్ 100, హాక్ ఐ యాప్, మహిళా చట్టాలపై, షీ టీమ్, ఎహెచ్‌టియు సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ షీ టీం, ఎహెచ్‌టియు విభాగం ఇన్‌ఛార్జి టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని వాకస్ జూనియర్ కళాశాలలో సైబర్ నురాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జోన్ షీ టీమ్, టాస్క్‌ఫోర్స్, ఎహెచ్ టియు సిబ్బంది ఉన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బండారి వెంకటస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 1999లో వెంకటస్వామితో కలిసి కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన స్నేహితులు ఆర్థిక సహాయంగా 35 వేల రూపాయల బాండు మృతుని భార్య భాగ్యలక్ష్మీకి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.ప్రవీణ్,రవి అల్లముల దేవేందర్, రంజిత్‌రెడ్డి, శ్రీనివాస్,అశోక్, మధుకర్,రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని మహాత్మానగర్ పంచాయితీ పరిధిలోని శ్రీచైతన్య కాలేజీ ఎదురుగా రాజీవ్ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బెజ్జంకి మండలం చీమలకుంటపల్లికి చెందిన అశోక్ ద్విచక్రవాహనంపై పని నిమిత్తం కరీంనగర్‌కు బయల్దేరాడు. శ్రీ చైతన్య కాలేజీ వద్దకు రాగానే వెనుక నుంచి వస్తున్న లారీ వేగంగా బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో అశోక్ కిందపడగా అతడి కాళ్లపై నుంచి లారీ వెళ్లింది. దీంతో అతడి కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. వెంటనే స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని 108 సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని 108సిబ్బంది చిరంజీవి, శ్రీనివాస్ క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎల్ఎండీ పోలీసులు ప్రమాధంపై దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా ఆర్ఎపీ సంఘ అధ్యక్షునిగా రవీందర్‌రెడ్డి

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా ఆర్ఎంపి, పిఎంపీ అసోసి యేషన్ నూతన అధ్యక్షునిగా పొరండ్ల కి చెందిన కాసం రవీందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కరీంనగర్ లో జిల్లా అసోసి యేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైంది. అసోసి యేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెన్న మాధవుని నరసింహారాజు, కోశాధికారిగా యాదగిరి సంపత్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొంతుల మనోహర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో అసోసియేషన్ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాబోవు రోజుల్లో అసోసియేషన్ నూతన భవన నిర్మాణ ఏర్పాటుతో పాటు సంఘంలోని సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు తాము కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తెలిపారు. జిల్లా సంఘ పటిష్టతకు అందరూ సహకరించాలని కోరారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తోపాటు కోశాధికారులను అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు బెజ్జంకి రవీందర్, మిట్టపల్లి రాజమౌళి, జిల్లా ప్రతినిధులు, అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

## సైబర్ నురాలపై ఫోన్ ఇన్ ప్రోగ్రాంలో పాల్గొన్న డిసిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జాతీయ సైబర్ భద్రత అవగాహన అక్టోబర్ మాసంలో భాగంగా విమెన్ సేఫ్టీ వింగ్, తెలంగాణ స్టేట్ పోలీస్ సైబర్ క్రైమ్ అక్టోబర్ నెలలో సీ యువర్ సెల్ఫ్ ఇన్ సైబర్ టూ గెథర్ వీ మేక్ ఇట్ సెల్ఫ్ అనే నినాదంతో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతోపాటు, సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోయిన బాధితులకు ఏ విధమైన సహకారం అలందించడం జరుగుతోంది, సైబర్ నేరాల నియంత్రణకు సైబర్ విభాగం తీసుకుంటున్న చర్యలపై ప్రజలు, విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు తెలియజేసేందుకు పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్ ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా అందుబాటులో ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై ప్రజలు ఫోన్ ద్వారా అడిగే ప్రశ్నలకు డిసిపి సమాధానం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపితోపాటు గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు, ప్రసాద్ రావు తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి:సర్పంచ్ పద్మ

రామగిరి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



కల్వచర్ల గ్రామంలోని ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామా సర్పంచ్ గంట పద్మ అన్నారు. శుక్రవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామా పరిధిలోని కుర్మపల్లిలోని ప్రజల సౌకర్యార్థం బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా వైద్య సిబ్బందితో కలిసి పలు వీధుల్లోని పలువురి ఇండ్లను సందర్శించారు. ప్రజలు అరోగ్యంగా ఉండటంకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు సూచించారు. అదే విధంగా ఇంటి అవరణలో నీటి నిల్వలు లేకుండా, చెత్తను ఎప్పటికప్పుడు వ్యక్తిగతంగా శుభ్రపర్చుకోవాలని, ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమలు ఇంట్లోకి రాకుండా దోమతెరలు వాడాలని జ్వరంతో ఒళ్ళు నొప్పులు, విరోచనాలు వస్తే వేంటనే సంబంధిత వైధ్యులను సంప్రదించాలని వివరించారు. అనతరం ఉచిత మెడికల్ క్యాంపుకు వచ్చిన పలువురికి వైద్య పరిక్షలను నిర్వహించి అవసరం ఉన్న వారికి మెడిసిన్ అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ క్యాంపు సూపర్‌వైజర్ కళావతి, హెల్త్ అసిస్టెంట్ పురుషోత్తం, ఎర్ఎంలు, ఆశా వర్కర్లు, తిరుమల, తార, విజయ, స్వప్న, రాజలక్ష్మి, తదితరులున్నారు.

## బెల్ట్ షాపు నిర్వహకుల బైండోవర్

### - 42 మందిని తహశీల్దార్ ఎదుట బైండోవర్ చూపించిన ఎక్సైజ్ పోలీసులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో బెల్ట్ షాపుల నిర్వహకులను ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం బైండోవర్ చేశారు. మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న మొత్తం 42 మందిని మంథని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకొని ముత్తారం తహశీల్దార్ పద్మావతి ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేశారు. ముత్తారం మండల కేంద్రంలోని వైన్ షాపుల నుంచి మాత్రమే మద్యాన్ని విక్రయించి బెల్ట్‌షాపులు నిర్వహించాలని, అలా కాకుండా ఇతర మండలాల నుంచి మద్య విక్రయించి బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నందుకే మండలంలోని ఖమ్మంపల్లి, పారుపల్లి, అడవి శ్రీరాంపూర్, ఓడేడు, జిల్లెల్లపల్లి గ్రామాలకు చెందిన బెల్ట్‌షాపు నిర్వహకులను బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

## ప్రమాదబీమా పాలసీ చేయించిన బ్యాంక్ సిబ్బంది

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని పెంచికల్‌పేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ కొండ వెంకటేష్ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ పోస్ట్ ఆఫీస్ వారితో గ్రామ ప్రజలకు తక్కువ ప్రీమియంతో ఎక్కువ లబ్ది పొందే ప్రమాదబీమా పాలసీ 399 రూపాయలు, 299 రూపాయల పాలసీలను ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సిబ్బంది ద్వారా శుక్రవారం చేయించారు. ఈ కార్యక్రమంలో పోస్టాఫీస్ సిబ్బంది కె.చంద్రశేఖర్, మాధవయ్య, వినయ్, మనోజ్, హేమ, సుజాత, అంజని, రాకేష్, రమేష్, శవానవాజ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఎస్ఐ శీలం లక్ష్మణ్‌తో పాటు పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరులను స్మరించుకుని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శీలం లక్ష్మణ్ మాట్లాడుతూ.... నేడు సమాజంలో శాంతి భద్రతలు చాలా చక్కగా ఉండటానికి వివిధ రకాల కార్యకలాపాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగించడానికి పోలీసులు చాలా విశిష్టమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారు నిర్వర్తించే విధులు చాలా కఠినమైనవని, కుటుంబాన్ని సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తిస్తూ సమాజాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఎన్ని ఆటంకాలు ఎదురైన నిర్దేశింపబడిన నియమ, నిబంధనలను క్రమం తప్పకుండా పాటిస్తారని, అమలు పరుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మి రాజ్యం, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓబి పనులను అడ్డుకున్న ప్రభావిత గ్రామస్తులు

*రామగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియలోని ఓసిపి2 విస్తరణలో భాగంగా ఓబి వేలికితీస్తున్న ప్రైయివేట్ కంపెనీ పనులను అక్కెపల్లి (దుబ్బపల్లి) ప్రభావిత గ్రామస్తులు అడ్డుకున్నారని సమాచారం. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 విస్తరణలో భాగంగా చేపట్టిన ప్రైయివేట్ కంపెనీ ఓబి తొలగింపు పనులను శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో అడ్డుకున్నారని తెలిసింది. అయితే అక్కెపల్లి (దుబ్బపల్లి) కొందరు గ్రామస్తులకు చెల్లించవల్సిన నష్ట పరిహారంకు సంబంధించిన ప్యాకేజీ పూర్తి స్థాయిలో అందకపోవడంతో పాటు బ్లాసింగ్ వల్ల తలేత్తే సమస్యల నిరసలు వ్యక్తం చేసినట్లు సమాచారం. తమ సమస్యలను వేంటనే పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ నిరసనలు వ్యక్తం చేయ్యగా సమాచారం తెలుసుకున్న ఓసిపి2 పిఓ మచ్చ్యగిరి నరేందర్ అక్కడికి చేరుకొని వారి సమస్యను త్వరలో పరిష్కారింస్తామని అందుకు యజమాన్యంతో మాట్లాడుతానని గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు వెళ్ళిపోయారని తెలిసింది. దీనిపై ప్రైయివేట్ కంపెనీ మేనేజర్‌ను సంప్రందిచగా తాను ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నాని తనకు సమస్య తెలియదని తెలిపారు.

కోరుట్ల వార్త

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



మండలంలోని మోహన్‌రావుపేట గ్రామ శివారులో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్ కావడంతో నీరు వృధాగా పోతుంది. పైప్‌లైన్ లీక్ కావడంతో ఫౌంటెన్ లాగా నీరు పైకి చిమ్ముతుంది,నీరు వృధాగా పోవడంతో గ్రామాలకు నీళ్ళు రాక చాల ఇబ్బందులు పడుతున్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ గుగ్గిళ్ళ తుక్కారం గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజం,వార్డుసభ్యులు గంగాధర్,ప్రశాంత్,చాందీనీజాఫర్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రసీదుల్లేకుండా వసూలు చేసిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తిరిగి వ్యాపారులకు చెల్లించాలి

**- ఎమ్మెల్యే దాసరి,కమిషనర్ కుమ్మక్కు.దోచుకున్నది.దాచుకున్న ది,కక్కిస్తా**

**మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిరి ఫంక్షన్ హాల్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రసీదుల్లేకుండా పెంచిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులు తిరిగి వ్యాపారులకు చెల్లించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి కుమ్మక్కై వ్యాపారులను దోచుకుంటున్నారని ఎమ్మెల్యే దాసరిపై మాజీ చింతకుంట విజయరమణారావు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి ఎమ్మెల్యే,పెద్దపల్లి మున్సిపల్ పాలకవర్గం ఆదేశాల మేరకు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు పెంచి పెద్దపల్లి పట్టణ వ్యాపారస్థులకు ఆర్థిక భారం మోపారని మాజీ ఎమ్మెల్లే తెలిపారు.తెలంగాణ మున్సిపల్ ఆక్ట్ 2019 మున్సిపల్ ఆడ్మినిస్టేషన్ ఆర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ జీవో నంబర్ 147 తేదీ 22.09.2020 ప్రకారం 20 ఫీట్ల రోడ్ సమీపంలో ఉన్న షాపులో స్క్వేర్ ఫీట్‌కు 3 రూపాయలచొప్పున,30 ఫీట్ల రోడు సమీపంలో ఉన్న షాపులకు స్క్వార్ ఫీట్‌కు 4రూపాయల చొప్పున,30 ఫీట్లకు పైన ఉన్న రోడ్‌కు సమీపంలో ఉన్న షాపులకు 5 రూపాయాలు మరియు స్టార్ హొటల్,హాస్పిటల్‌కు స్క్వేర్ ఫీట్కు 6 రూపాయల చొప్పున మున్సిపల్ పన్నులు వసూల్ చేయాలని ప్రభుత్వం జీవో ఇస్తే అట్టి జీవోను తుంగలో తొక్కి అధికారమదంతో స్థానిక ఎమ్మెల్లే,మున్సిపల్ కమిషనర్,పెద్దపల్లి పట్టణ వ్యాపారస్తులపై ప్రతి షాపుకు స్క్వేర ఫీట్కు 8 రూపాయల నుండి మొదలుకొని 12 రూపాయల వరకు ఎటువంటి రసీదులు లేకుండా నియంతలా వసూల్ చెయ్యడం ఎంత వరకు సమంజసం అని పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రజలు రెండు సార్లు గెలించినందుకు ఎమ్మెల్లేగ రోజు వారీగా టార్గెట్స్ పెట్టుకొని రియల్‌ఎస్టేటు వ్యాపారంలో రిజిస్ట్రేషన్ ఆఫీస్ ద్వార,ఇటుకబట్టీలకు చెరువుల మట్టి,మానేరు వాగు అక్రమ ఇసుక రవాణ,ఇపుడు రశీదులు లేకుండా ట్రేడ లైసెన్స్ ఫీజులు వసూల్ చేయడం ఈ ఘనత అతిగా చదువుకున్న పెద్దపల్లి ఎమ్మెల్లేకు దక్కుతుందని విజయరమణారవు తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని వర్తక వ్యాపార వాణిజ్య సమాఖ్యకు నా పూర్తి మద్దతు ఉంటుందని ట్రేడ్ లైసెన్స్ ఫీజులను పాత విధానంలో కొన సాగించాలని, రశీదులు లేకుండా వసూల్ చేసి ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తిరిగి వ్యాపారస్తులకు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యేను,మున్సిపల్ కమిషనర్‌ను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భూషణవేన సురేష్‌గౌడ్,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ భూతగడ్డ సంపత్, తూముల సుభాష్,తాడూరి శ్రీమాన్, రైతు కిషాన్ మండల అధ్యక్షులు నెత్తెట్ల కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి చందు,మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి శ్రీనివాస్, ఎండీ సర్వర్,దొడ్డుపల్లి జగదీష్,ఎండీ కలీం,గంగుల వెంకటేష్,గన్నమనేని తిరుపతి రావు, బొడ్డుపల్లి తిరుపతి,దేవరకొండ రాజు, మానుపాటి రవి,నల్లాల సురేష్,కుమార్,కొలిపాక శ్రావణ్, బార్గవ్,కోడి కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తపాలా భీమాతో కుటుంబంకు ధీమా:పోస్టల్ మేనేజర్ నాగరాజు

*రామగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

తపాలా భీమాతో కుటంబంకు ధీమా ఉంటుందని ప్రతి ఒక్కరు రూ.399తో తపాలా భీమాను నమోదు చేయించుకోవాలని పెద్దపల్లి పోస్టల్



(ఐపీపీబి)మేనేజర్ నాగరాజు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో సర్పంచ్ గంట పద్మ ఆధ్వర్యంలో తపాలీ భీమా నమోదు క్యాంపును నిర్వహించగా ఎంపిపి దేవక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పోస్టల్ ఐపీపీబి మేనేజర్ మాట్లాడుతూ తపాలా శాఖ ఆధ్వర్యంలో తక్కువ మొత్తం రూ. 399, 299రూపాయలకే 18సంవత్సరాల వయస్సు నుంచి 65సంవత్సరాల వయస్సు వారు అర్హులని అన్నారు భీమాతో రూ.10లక్షల ధీమాతో పాటు తదితర ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. అనతరం గ్రామంలోని ప్రజలకు అకౌంట్లు ఓపెన్ చేసిన వారు పలువురికి తపాలా భీమాను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం నరేంద్ర చారీ, బీపీఎం వనం రవీందర్ రావు, నర్ససింహులు, శ్రీనివాస్ తదితరులున్నారు.

## నల్ల యువసేన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్‌రెడ్డి ఆదేశాలు మేరకు నల్ల యువసేన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నెలల పెద్దపల్లి కలెక్టర్ సముదాయం ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామానికి 10 లక్షల రూపాయల అభివృద్ధి కోసం కేటాయిస్తానని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న కేసీఆర్ 266 గ్రామపంచాయతీలకు 30.60 కోట్ల రిలీజ్ చేయడం జరిగింది. మూడు మున్సిపాలిటీలకు మూడు కోట్లు విడుదల చేశారు. మండల ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల



యువసేన అధ్యక్షుడు సువర్ణ బిట్టు,వాయుపుత్ర ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చాంద్,మేకల కుమార్,అల్లం శంకర్,కుంట కార్మిక్, ఎండి సలీం,జూకంటి రమేష్,అల్లంల పోశాలు,ఎండి యూకుబ్,మర్రి సురేష్, పైడిపల్లి శ్రీను,మారేడుగొండ,అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

## కోలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ఎలిగేడు మండలం లలాపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఊట్ల లచ్చయ్య తన కూతరు ఇద్దరు మృతి చెందడంతో ఒంటరిగా ఉంటున్న మల్లేశ్వరికి ఒక క్వింటల్ బియ్యాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన కత్తెర్ల మల్లయ్య కుటుంబానికి 5 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్‌ఖ ఇంచార్జి వేల్పుల నాగరాజు,ఆవుల ఎల్లయ్య, దారవేణి ఓదెలు,బెండ మహేందర్,ధర్మారం మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల లత శ్రీను,జల్ల సంపత్,బొట్ల వనపర్తి సొసైటీ అధ్యక్షులు ఆవుల మహేష్,కటికనపల్లి సొసైటీ అధ్యక్షుడు పెద్దపల్లి యాదవ సంఘం టౌన్ అధ్యక్షుడు పోచం లు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## దేవయ్య అందిస్తున్న సేవలు అభినందనీయం

**కళాశ్రీ ఆధ్వర్యంలో తపస్ జిల్లా అధ్యక్షుడు దేవయ్యకు సన్మానం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉపాధ్యాయ వృత్తితో పాటు,సామాజిక,సేవారంగాల్లో బోనగిరి దేవయ్య అందిస్తున్న సేవలు అభినందనీయమని కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు అన్నారు.జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోనగిరి దేవయ్య జగిత్యాల జిల్లా తపస్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జగిత్యాల టీఎన్జీవో కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరించారు.కళాశ్రీ గుండేటి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలలో చురుకైన పాత్రను పోషిస్తూ,కళా,సాహితీ రంగాలలో దేవయ్య చేస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు.దేవయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని రాజు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ద్యావర సంజీవరాజు,టిఆర్ఎస్ నాయకులు వొళ్లెం మల్లేషం,పాత్రికేయులు సిరిసిల్ల వేణుగోపాల్,పెండెం మహేందర్,నాయకులు అక్కినపెల్లి కాశినాధం,గొల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు పొందిన ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రామన్నపేట జిల్లా పరిషత్ హిందీ ఉపాధ్యాయురాలు తాటికిండ సదాలక్ష్మి ఇటీవల కీర్తి కిరీటి జాతీయ టాలెంట్ అవార్డు 2022 కన్న తల్లి ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో అవార్డు పొందడం పట్ల శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం జలజ, నాయకులు మల్లారెడ్డి, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ కోరుట్ల రవి, మండల కో ఆప్షన్ సభ్యులు హజరుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ గోవింద్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నియోజకవర్గ నాయకురాలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని ఒబులాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి దుద్దుల రాజ్ ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిజెపి నియోజకవర్గ నాయకురాలు, మాజీ జడ్పిటిసి జెఎన్.సునీత వెంకట్ శనివారం పరామర్శించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు రైస్, అయిల్ డబ్బా అందించి వారి పిల్లలను ఎంతవరకు చదివితే అంతవరకు చదివించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు



ముద్దం సత్యనారాయణగౌడ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం నవీన్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు గుండు భూమగౌడ్, వెంకటేష్, కోరుట్ల నవీన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ మార్కెటింగ్ కొనుగోలు కేంద్రాల సభ్యులకు శిక్షణ తరగతులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో జగిత్యాల రూరల్,అర్బన్ మండలాలకు చెందిన వానాకాలం సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల నిర్వహకులకు,సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. శనివారం రూరల్ మండలంలో 18 కొనుగోలు కేంద్రాలు, అర్బన్ మండలంలో 5 కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఆయా కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన,కావాల్సిన ఇన్ఫ్రా ఏర్పాట్లు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాఆ కొనుగోలు ప్రక్రియ చేయాలని,తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు మార్కెటింగ్ కరపత్రాలు, పొస్టర్స్, పుస్తకాలు,రిజిస్టర్లు అందించారు.ఏపీయం వి.గంగాధర్,సిసిలు విద్యాసాగర్, గంగారాం, రవీంధర్,సంతోష్,అన్ని కేంద్రాల కమిటీ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



తెలంగాణ అంబేద్కర్ సంఘం జగిత్యాల జిల్లా కార్యవర్గ రౌండ్ టేబుల్ సమా వేశాన్ని జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో శనివారం నిర్వహించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మిరాజ్యం,ప్రధాన కార్యదర్శి పూడూరి శోభన్ తెలిపారు,ఈ సమావేశంలో జిల్లాలో జరిగే కార్యక్రమాలపై చర్చించ డం జరిగింది.అనంతరం జిల్లా ఉపాధ్యాక్షులుగా కొడిమ్యాల మండలానికి చెందిన బోనగిరి లక్ష్మినర్స య్యను నియమించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుడిసె రవి,ఆయా మండలాల అద్యక్ష కార్యదర్శులు అంబేద్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల స్వాగతోత్సవ హంగామా

గొల్లపల్లి,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ప్రథమ సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన ఆటపాటలతో హోరెత్తించారు.ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు.ఉత్తమ విద్యకు పేదరికం అడ్డురాదని సమాజంలో అనేకమంది పేద విద్యార్థులు పేదరికాన్ని జయించి నేడు అత్యున్నత స్థానాన్ని అధిరోహించాలని గొల్లపల్లి మండల విద్యాదికారి జమున,ఎస్పై దత్తాద్రి విద్యార్థులకు సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కళాశాల లెక్చరర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆటపాటలతో హోరెత్తించారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని జడ్‌పిహెచ్ఎస్ పెగడపల్లి ప్రధానోపాధ్యయులు లింగంపెల్లి లచ్చయ్యకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు వచ్చిన సందర్భంగా పెగడపల్లి పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు లచ్చయ్యను జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ఆవిష్కార్ పౌండేషన్ మహారాష్ట్ర వారిచే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవటం సంతోషకర విషయం అన్నారు. ఉపాధ్యాయుడు లచ్చయ్య సేవలను, నిబద్ధతను, సామాజిక సేవలను గుర్తించి అవార్డు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, ఉప సర్పంచ్ సాగర్ రావు, ఎస్ఎంసీ చైర్మన్ లావణ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ చేసిన జయచంద్ర

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు, మండల పరిధిలోని కొండపల్కల గ్రామంలో అడప రాజయ్య, పెరమళ్ళ రాజలక్ష్మీ, నల్లగొండ సంపత్, పాశం మల్లారెడ్డి, జోగు ఎల్లమ్మ, గట్టు జ్యోతి ఇటీవల వివిధ కారణాలతో ఆరుగురు మృతి చెందారు. శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు ఓరెమ్ జయచంద్ర మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఐదు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 50కిలోల బియ్యాన్ని జయచంద్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు దూలం కిరణ్‌గౌడ్, రావుల శంకరచారి, రాపాక ప్రవీణ్ మండల ఉపాధ్యక్షులు, కత్తి ప్రభాకర్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి అడప రవి, ఎండి షకిల్ శాతరాజు శ్రీనివాస్, గట్టు మల్లేశం, బొంద్యాలు, పెరమండ్ల రాజు, బొడ్డు సాయిలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ను సేవ్ చేస్తే ఉత్పత్తి చేసినట్లే

**-ఎన్ఐటీ ప్రొఫెసర్ ఎన్వీ శ్రీకాంత్**

**-ఫాక్ట్స్, కంట్రోలర్స్‌పై గెస్ట్ లెక్చర్**

తిమ్మాపూర్, ప్రభాతవార్త :




విద్యుత్ ఎంతో విలువైందని, నేటి రోజుల్లో కరెంటు లేకుండా ఏ పని జరుగదని ఎస్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ ఎన్వీ శ్రీకాంత్ అన్నారు. విలువైన విద్యుత్‌ను సేవ్ చేయడం ద్వారా ఉత్పత్తి చేసినట్లే అని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న గెస్ట్ లెక్చర్ కార్యక్రమాల్లో భాగంగా శ్రీకాంత్ ఇంటలిజెంట్స్ ఫ్యాక్స్ అండ్ కంట్రోలర్ అప్లికేషన్స్ ఇన్ పవర్ అంశంపై గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ఎలక్ట్రికల్ పవర్‌ను పొదుపుగా వాడాలన్నారు. సహజ వనరులతో విద్యుత్ ఉత్పత్తి అవుతున్నందున వృధా చేయొద్దని సూచించారు. సహజ వనరులు తరిగిపోతున్నందున ప్రాత్యామ్నాయ విద్యుత్ సోలార్ పవర్ జనరేషన్, సహజ వనరుల విద్యత్ పొదుపుపై దృష్టిపెట్టాలన్నారు. ఒక యూనిట్ పవర్ ను ఆదా చేస్తే, ఒక యూనిట్ పవర్ను ఉత్పత్తి చేసినట్లే అని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యుత్‌ను సేవ్ చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. పవర్ ఎలక్ట్రానిక్స్ డివైసెస్ ఎలా పవర్‌ను ట్రాన్స్ మిషన్ చేయడానికి ఉపయోగ పడతాయో తెలిపారు. పవర్ ఎలక్ట్రానిక్ డివైస్ అయిన స్టాటికామ్, డైరెక్టర్ కంట్రాక్ట్ రియాక్టర్, స్టాటిక్ వ్యాక్ కంపేన్సే టర్, థెరిస్ట్ కంట్రోలర్ సీరీస్ కెపాసిటర్, థెరిస్ట్ కంట్రోలర్ సీరీస్ రియాక్టర్‌పై లోతైన విశ్లేషణ చేశారు. మ్యాట్‌లాబ్ సాఫ్ట్‌వేర్, వాటి ప్యారీమీటర్స్, లింక్ చేయడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, సెక్రటరీ జువ్వాడి సుమిత్‌రావు, ప్రిన్సిపాల్ కేవస్ రావు, ఈసీఈ హెచ్‌వోడీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# బిసి వేల్ఫేర్ పాఠశాల సమయపాలనను సవరించాలి

## -టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్యాం సుందర్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మహాత్మా జ్యోతిబాపూలే బిసి వేల్ఫేర్ పాఠశాల సమయ సారాని సవరించాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యాం సుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఎస్‌యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా పాఠశాలలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కెజిటుపిజి విద్యలో భాగంగా నెలకొల్పిన మహాత్మా జ్యోతిబాపూలే బిసి రెసిడెన్షియల్ పాఠశాలలో కనీస వసతులు కల్పించకపోవడం



శోచనీయామన్నారు. సమస్యల పరిష్కారానికి గాను ఈనెల 26నుండి దశల వారీగా పోరాటం చేపట్టనున్నట్లు తెలిపారు. పోరాటంలో భాగంగా ఈనెల 26న మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి వచ్చే నెల 13 రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే అన్ని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. బదిలీలు, ప్రమోషన్ షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఆర్భాటంగా ఆంగ్ల మధ్యమ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తగిన పుస్తకాలను అంద జేయడం ప్రభుత్వం మరిచిందన్నారు. తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని డిమాండ్ చేశారు. పేరుకుపోయిన డిఎ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిట్ కమిటి సభ్యుడు బొల్లు శంకర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్టల రాజేంధర్, చిన్న అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



పిఆర్‌టియు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనంద్‌రావు పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండల కేంద్రంలోని కెజిబివి, మోడల్ స్కూల్, జడ్పిహెచ్‌ఎస్ మల్లాపూర్, పాతదాంరాజ్‌పల్లి, వాల్గొండ, ఒబులాపూర్, మోగిలిపేట్, రాఘవపేట్, ముత్యంపేటలోని పాఠశాలలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కెజిబివి ఉపాధ్యాయులకు టైం స్కూల్, ఆప్షనల్ హాలీడేస్ వర్తించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్కడి శ్రీనివాస్‌రెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్షుడు ఎలగందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, బండి సుధాకర్, చంద్రప్రకాష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి నాయకులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వాల్గొండ, దాంరాజ్‌పల్లి, సంగెం శ్రీరాంపూర్, ఒబులాపూర్ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్‌కుమార్; మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్‌లు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. వారి వెంట బిజెపి నాయకులు స్వామి, గడ్డం నవీన్, శ్రీధర్, డా.రాజరాం, నాగరాజ్, వెంకటేష్, సికిందర్‌గౌడ్, రాకేష్, కార్తీక్, ప్రసాద్, తిరుపతి, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి ఇవ్వడంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.



చెత్తను ఇంటి వద్దనే తడి, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి ఇవ్వడంతో కలిగే ప్రయోజనాలపై రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు విద్యార్థులకు వివరించారు. స్వచ్ఛతా కే దో రంగ్ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గాంధీ పార్క్ ప్రభుత్వ పాఠవాల, సెయింట్ పాల్ హైస్కూల్‌లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తడిచెత్త, ఆకు పచ్చ రంగు డబ్బాల్లో, పొడి చెత్తను నీలం రంగు డబ్బాల్లో వేయాలని వివరించారు. తద్వారా తడి చెత్త నుంచి కంపోస్ట్ తయారీ, పొడి చెత్త చెత్త రీసైక్లింగ్ చేయడం సులభవమతుందుని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధూకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకార్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయాలి

### -కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు డా.శ్రీనివాస్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ శుక్రవారం ఫ్యాక్స్ ద్వారా బహిరంగ లేఖను శుక్రవారం పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ని సస్పెండ్ చేయాలని కోరారు.

## జోగాపూర్‌లో పశువైద్య శిబిరం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో శుక్రవారం పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాడి గేదెలు, ఎద్దులలో వచ్చే ముద్ద చర్మవ్యాధి(లంపి స్కిన్ వ్యాధి) నివారణ కోసం టీకాలు వేశారు. మొత్తం 104 పాడి గేదెలు, ఎద్దులకు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి నితిన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకల పర్శరాములు, పశువైద్య సిబ్బంది బాలకృష్ణ, అజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా కట్ట రాజేశ్వర్

ప్రభాతవార్త,గంగాధర.



తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా గంగాధర జిల్లా ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కట్ట రాజేశ్వర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. కరీంనగర్‌లో శుక్రవారం జరిగిన ఎన్నికల తపస్ కార్యవర్గ సమావేశంలో ఏన్నికలు నిర్వహించి కట్ట రాజేశ్వర్ అధ ్యక్షులుగా, ప్రధానా కార్యదర్శిగా సాయి మధూకర్‌ను ఎన్ను కున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్ను కున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ విభాగ ప్రచారకుల గాదేవేందర్, జి అశోక్,రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఐలవేణి నరేందర్,రాష్ట్ర బాధ్యులు గడ్డం మైపాల్‌రెడ్డి,ఉదయ్‌కిరణ , అన్నమనేణి తిరుపతిరావు,జిల్లా మాజీ అధ్యక్ష,ప్రధానా కార్యదర్శిలు అంబటి వేణు కుమార్, వెంకటరమణారావు, తదితరులు ఉన్నారు.

## సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం గోదావరిఖనికి చెందిన కోట రాజయ్య 21,016 రూపాయల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ సముద్రాల రమేష్, ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన దాత కోట రాజయ్యకు ఆలయ కమిటీ శాలువాతో సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తీర్థాల మల్లయ్య, పెట్టెం నారాయణ, అల్లం లక్ష్మిరాజ్యం, కెక్కర్ల శ్రీనివాస్, సర్పంచ్ బండారి సుధాకర్, గ్రామస్థులు బగ్గని శ్రీనివాస్ తదితరులున్నారు.

## వినియోగదారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి

వీణవంక, ప్రభాత వార్త:



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం ధ్యేయంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని విద్యుత్ వినియోగదారుల ఫోరం సభ్యుడు తిరుమల రావు అన్నారు. శుక్రవారం వీణవంక సబ్ స్టేషన్ ఆవరణలో హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో జమ్మికుంట, జమ్మికుంట రూరల్, ఇల్లందకుంట, తనుగుల, చల్లూరు పరిధిలోని వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక జరిగింది. పై మండలాలలోని వినియోగదారులు తమ సమస్యలపై వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులంతా పాల్గొని వినియోగదారుల సమస్యల ఫిర్యాదు చేయకముందే ఎందుకు పరిష్కరించలేదని ఎప్పటి లోగా చేస్తారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఫోరం సభ్యులు మాట్లాడుతూ... సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే 500 నుండి లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే శాఖ పరమైన విచారణకు ఆదేశించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు చరందాస్, నరేందర్, హుజురాబాద్ డిఈఈ విజేందర్ రెడ్డి, ఏడిఈ రాజేందర్, వివిధ మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాగి అంబలి పంపిణి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**
పట్టణంలోని గీతనగర్ పాఠశాల విద్యార్థులకు సత్యసాయి ట్రస్ట్ అధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ శనివారం రాగి అంబలి పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాగి అంబలితో శారిరకంగా మానసికంగా ఎదగడానికి పౌష్టికాహారం ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగాన్వడి కేంద్రాల ద్వారా గర్భిణీల స్త్రీలకు చిన్న పిల్లలకు పౌష్టికహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మున ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం బడులను బలోపేతానికి విశేష కృషి చేయడం జరుగుతుందని అన్నారు. డిఈవో రాధాకిషన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లి రాంమోహన్, ఎంఈవో దుస రఘుపతి, ఉపాధ్యక్షుడు కొమిరే సంజీవ్, బిట్ల శ్రీనివాస్, మెరుగు శేఖర్ పాల్గొన్నారు.

# 17 బెటాలియంలో రక్తదాన శిభిరం



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**
పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవల్లో భాగంగా సర్దాపూర్‌లోని 17 బెటాలీయంలో రక్తదాన శిభిరని బెటాలియం కమాండెంట్ సుబ్రమణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడతూ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరిస్తు రక్తదాన శిభిరం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అమరవీరుల జ్ఞపకార్థం పోలీస్ ఫ్లాగ్‌డే నిర్వహించుకోవడం జరుగుతుందని తెలపారు. సమాజ రక్షణ కోసం ప్రాణాలను కూడా లెక్క చేయని విధి నిర్వహణ రక్షకులు పోలీసులు అని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు. రక్తదాన శిభిరంలో 20మంది సిబ్బంది రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హీన, రవి, అసిస్టెంట్ కమాండెంట్ పార్ధసారథి, ఆడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ శైలజ, ఆర్ఐ నారయణ, శంకర్, రాజేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బెటాలీయన్‌లో ఓపెన్ హౌస్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**
అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సర్ధాపూర్ 17బెటాలీయన్‌లో విద్యార్థులకు పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఓపెన్ హౌస్‌లో విద్యార్థులకు పోలీస్ శాఖకు సంబంధించిన ఆయుదలు, కమ్యూనికేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఫైర్‌గన్‌ల యెక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పార్ధసారథి, ఆర్ఐలు పి నారాయణ, డి శంకర్, శ్రీదర్, రాజేందర్ పాల్గొన్నారు.

# అనుమల్ల మరణం టిపిటిఎఫ్‌కు తీరని లోటు

**టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్**




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**
ఉపాధ్యయ ఫెడరేషన్‌కు సమాజానికి ఎనలేని సేవలు అందించిన నాయకుడు అనుమల నాగభూషణం అని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాతూరి మహేందర్ మాట్లాడుతూ టిపిటిఎఫ్ సంఘనికి నాగభూషణం మరణం తీరని లోటు అని అన్నారు. మూడు దశబ్దాలుగా సుదీర్ఘకాలంలో విద్యార్థుల శ్రేయస్సు కోసం పాఠశాలల అభివృద్ధి కోసం సమాజహితం కోసం పని చేశారని అన్నారు. కరీంనగర్ లో జరిగే సంతాప సభకు ఉపాధ్యాయిలు పెద్ద ఎత్తున హాజరుకావలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపల్ రెడ్డి, రాంనాథ్, మల్లరపు పురుషోత్తం, వాసుదేవరావు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక



**ముస్తాబాద్, ప్రభాతవార్త**
ముస్తాబాద్ మండల ప్రెస్‌క్లబ్‌కు ఎన్నికలు నిర్వహించగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా చెవుల మైలారం యాదవ్(ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా కొల్లూరి శంకర్(టిఎస్24), చింతల మహేష్(దిశ), ప్రధాన కార్యదర్శిగా రాచమడుగు వెంకటేశ్వరరావు(ఎస్ఎస్‌కేబుల్), కోశాధికారిగా కూర సంతోష్(నవతెలంగాణ), కార్యదర్శిగా అబ్రమేని దేవేందర్(వెలుగు), సహాయ కార్యదర్శులుగా పందిర్ల రవికాంత్‌గౌడ్(వార్త దినపత్రిక), రుద్రోజు శ్రీనివాస్(టైం టుడే), గౌరవ సలహాదారులుగా అవధూత శేఖర్(సాక్షి దినపత్రిక), తడక లక్ష్మీనారాయణ(సమయజ్యోతి)లను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పాత్రికేయ సోదరులు అభినందించారు. ఇట్టి పదవీకాలం రెండు సంవత్సరాలపాటు కొనసాగనున్నట్లు కమిటీ నిర్ణయించినట్లుగా అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు గున్నాల పర్శరాములుగౌడ్(అక్షరం), గుండవేని దేవరాజు(తెలంగాణ ఎక్స్‌ప్రెస్), కస్తూరి వెంకటరెడ్డి(జనగొంతు), జింక పవన్ కుమార్(ఆదాబ్ హైదరాబాద్), బత్తుల వెంకటేష్(పీపుల్స్ న్యూస్), తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చెవుల మైలారం యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# బాలికల సాధికారి క్లబ్ ప్రారంభం



**ఎలిగేడు, ప్రభాతవార్త**
బాలికలకు ఏ సమస్య వచ్చినా ఎదుర్కొనే ధైర్యం ఉండాలని ఎలిగేడు సర్పంచి బూర్ల సింధుజ అన్నారు. శనివారం ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మహిళ సాధికారిక క్లబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాలికలకు ఏ సమస్య ఉన్న సాధికారిక క్లబ్ కు తెలియజేస్తే సమస్యను పరిష్కఆరం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జీవన్‌రెడ్డి, హేమలత, వైద్యాధికారి నిస్సి క్రిస్టానా, ఎఎస్సై భాస్కర్, షీటీం కానిస్టేబుల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శబరికి అయ్యప్ప భక్తుల పాదయాత్ర



**చందుర్తి, ప్రభాతవార్త**
కేరళ రాష్ట్రంలోని శబరిమలకు అయ్యప్ప భక్తులు పాదయాత్ర చేపట్టారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తుడు గంప పవన్ పాదయాత్ర ద్వారా శబరిమలకు బయలుదేరాడు. పదమూడు వందల కిలోమీటర్లు 42 రోజుల్లో చేరతామని అయ్యప్ప భక్తుడు పవన్ తెలిపారు. పవన్‌తో పాటు వేములవాడకు చెందిన అయ్యప్ప భక్తులు రాజు, శ్రీనివాస్, హరీష్, మహాపాదంతో శబరికి బయలుదేరారు. శబరిమలకు పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప భక్తులకు భక్తులు, ప్రజలు స్వాగతం పలికారు.

# డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలంటూ ధర్నా



**ముస్తాబాద్, ప్రభాతవార్త**
బీజేవైయం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి, ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు హామీ నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి కేటిఆర్ ఎని న్సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో బీజేవైఎం అనుబంధ సంస్థలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు కుడుకల జనార్దన్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కేసగాని తిరుపతి, బోయిని వేణు, రాజం బాబు, మద్దికుంట రమేష్, గుడికందుల మహేందర్, ప్రధాన కార్యదర్శులు కిట్టు, పెంజర్ల కళ్యాణ్, కార్యదర్శుకు మెరుగు అజయ్, పోచంపల్లి బాలాజీ, కుడకల జీవన్, సంగం మారుతి, మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు పీఏసీఎస్ డైరెక్టర్ ఎల్ల గిరిధర్‌రెడ్డి, బిజెపి పార్టీ అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్‌రెడ్డి, శ్రీనివాసరావు, సతీష్, జిల్లా సహాయ కార్యదర్శి బాధ నరేష్, చిగురు వెంకన్న, హర్షవర్ధన్, గోపి, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, ప్రణీత్, సాయి, సృజిత్, కనకరాజు, సంధేష్, వంశీ, బీజేపీ పార్టీ, బీజేవైయం నాయకులు పాల్గొన్నారు.

# వేదవ్యాస పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని వేదవ్యాస హై స్కూల్‌లో శనివారం కరీంనరగ్ శ్రీలక్ష్మి గణపతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకునే పిల్లలతోపాటు వారి తల్లిదండ్రులకు ఉచితంగా బిపి, షుగర్, సిబిపి, ఈసీజీ షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు లోకేష్ బీరకాయల మాట్లాడుతూ విద్యార్థులు వ్యాయామం క్రమం తప్పకుండా చేయాలన్నారు. విద్యార్థులు మానసికంగా ధృఢంగా ఉండాలంటే ఉదయమే నిద్ర లేచి యోగ, వ్యాయామం చేస్తూ పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వర్, దివాకర్, సదయ్య, డాక్టర్‌లోకేష్, బీరకాయల బాలకిషన్‌రావు, సుభాష్‌రెడ్డి, సాయి, కృష్ణరావు, రామకృష్ణ, నవీన్, తిరుమల, వినిత, సంపత్ ఉన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు కౌంట్ డౌన్

**- రేపే ఆఖరి రోజు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితులకు కౌంట్ డౌన్ ముగియనుంది. ఈ నెల 25వ తేదీ దీపావళి రోజు బాధితులకు కొంత మేరకు డబ్బు ఇస్తామని ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల అఖిల పక్ష కమిటీ నాయకులు ప్రకటించారు. దాదాపు ఏడాది కాలంగా కొనసాగుతున్న ఈ చర్చలకు ముగింపు జరిగే ఆసన్నం అయ్యింది. దాదాపు గత ఏడాది క్రితం ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాలు పెట్టిస్తామని కొంత మంది సబ్ కాంట్రాక్టర్లు బోక్రర్ల ద్వారా డబ్బులు వసూలు చేసి విషయం విధితమే. ఆర్ఎఫ్‌సిఎల్‌లో తాత్కలిక ఉద్యోగాలను పర్మినెంట్ ఉద్యోగాలుగా నమ్మించి వందలాది మంది నుంచి డబ్బులు తీసుకొని కాంట్రాక్టు పనుల్లో చేర్పించారు. కాంట్రాక్టర్ కాల పరిమితి ముగియడంతో వీరిని పనుల్లో నుంచి తొలగించడంతో అసలు విషయం బయట పడింది. ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మికులు ఉద్యోగంలో అన్నా కొనసాగించాలని, లేకపోతే డబ్బులు వాపసు చేయాలని ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాలకు ఘర్షణ మొదలయ్యింది. ఈ క్రమంలోనే అఖిల పక్ష కమిటీని ఏర్పాటు చేశారు. ఈ అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎంత మంది కార్మికులను నియమించారు. ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయని, ఎంత మందిని అదనంగా పెట్టారు, ఎంత మంది నుంచి ఎంతెంత వసూలు చేశారనే వివరాలు సేకరిస్తూ అఖిల పక్ష కమిటీ ముందుకు పోతుంది. ఇందులో ప్రధానంగా ఇద్దరు గోపగాని మోహన్ గౌడ్, గుండు రాజు అనే సబ్ కాంట్రాక్టర్లు ఉన్నట్లు తేలింది. గోపగాని మోహన్ గౌడ్ 145 మంది నుంచి 7.5కోట్ల రూపాయలు, గుండు రాజు 98 మంది నుంచి 5కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు అఖిల పక్ష కమిటీ నాయకులు ఇటీవల విలేకరులకు తెలిపారు. 12కోట్ల 50లక్షల రూపాయలలో 3.90కోట్లు అంటే దాదాపుగా 4 కోట్ల రూపాయలు ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి అధికారికంగా కాంట్రాక్టు పొందిన ఫైవ్ స్టార్ లాజెస్టిక్ కంపెనీ కాంట్రాక్టర్‌కు గుడ్ విల్‌గా ఇచ్చి వీరు సబ్ కాంట్రాక్లర్లుగా అధికారం పొందారు. ఇందులో దాదాపు 390 మంది మాత్రమే తీసుకోవాల్సి ఉండగా అదనంగా మరో 300 మంది అదనంగా తీసుకోవడం వల్ల కార్మికుల తొలగింపు అనే సమస్య మొదలయ్యింది. ఫైవ్ స్టార్ కంపెనీ వారు కాలపరిమతి ముగిశాక గుజరాత్‌కు చెందిన చౌదరీ కంపెనీ కాంట్రాక్ట్ చేజిక్కించుకోని వచ్చింది. ఆ తరువాత తన వద్ద అదనపు కార్మికులను ఉంచుకోనని తొలగిచడంతో సమస్య మొదలయ్యింది. దీంతో కార్మికులకు డబ్బులు వాపస్ ఇవ్వడానికి అఖిల పక్షం కమిటీ ఏర్పాటు అయ్యింది. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు ఉద్యోగం లేక, డబ్బులు పోవడంతో అప్పుల పాలైన తాము ఏ ఆధారం లేదని ఆవేదన చెందుతూ ఒకరు ఆత్మహత్య చేసుకోగా, మరో ఇద్దరు ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డారు. ఈ పరం పరలోనే మావోయిస్టులు కూడా సమస్యను పరిష్కరించాలని, బాధితుల నుంచి తీసుకున్న డబ్బులు వాపస్ చేయాలని హెచ్చరికలు చేస్తూ లేఖలు పంపిన దరిమిలా స్థానిక ఎమ్మెల్యే అఖిల పక్ష కమిటీని ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అన్ని వివరాలు సేకరించాక అఖిల పక్షం కమిటీ కార్మికులకు డబ్బులు చెల్లించేందుకు దీపావళి పండుగను వాయిదా నిర్ణయించింది. ఈ నెల 25వ తేదీ మంగళవారం నాటి వరకు బాధితులకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. రేపు సోమవారం ఆఖరి రోజు కాగా మంగళవార నాడు అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలోబాధితులకు డబ్బు చెల్లించాల్సి ఉంది. అయితే ఎవరి వద్ద నుంచి ఎంత డబ్బు వస్తే ఆ మొత్తాన్ని అందరికీ పంచుతామని అఖిల పక్షం కమిటీ నాయకులు చెప్పారు. ఇంత వరకు ఎంత వస్తుందనేది గోప్యంగానే ఉంది. ఇద్దరు కాంట్రాక్టర్లలో ఎంత నిలువ ఉంది అనేది ఇంకా గోప్యంగానే ఉంది. ఇదంతా 25వ తేదీనాడే తేల్చుతారని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. సోమవారం రోజు గడిస్తే మంగళవారం నాడు డబ్బులు వస్తాయని వందలాది మంది ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఎఫ్ఐఆర్‌లో నిందితుల పేర్లు తొలగించవద్దు

**- ఫిర్యాదులపై కూడా చర్యలు తీసుకోండి**

**- బుగ్గారం ఎస్సైకి మానవ హక్కుల కమీషన్ ఆదేశాలు**

**బుగ్గారం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పోలీస్ స్టేషన్ గేటు ముందు 2022 మే 01న జర్నలిస్ట్‌పై జరిగిన దాడి కేసులో నిందితుల పేర్లు తొలగించకూడదని,అలాగే చుక్క గంగారెడ్డి చేసిన మరో రెండు ఫిర్యాదులపై కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని బుగ్గారం ఎస్సైకి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ ఆదేశాలు జారీ చేసింది. హెచ్ఆర్‌సి చైర్‌పర్సన్ జస్టిస్ గుండా చంద్రయ్య జారీ చేసిన ఆర్డర్ ప్రతులు ఫిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డికి శనివారం అందాయి. 2022 మే 01న సాక్షాత్తు బుగ్గారం చుక్క గంగారెడ్డిపై హత్యాయత్నం దాడి జరిగింది. అప్పటి ఎస్సై సందీప్ బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అదే కేసులో ప్రస్తుత ఎస్సై తీగల అశోక్ నిందితులైన ప్రజాప్రతినిధుల పేర్లు,నాయకుల పేర్లు తొలగించి కోర్టునున తప్పుద్రోవ పట్టించి,కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని సీనియర్ జర్నలిస్ట్ అయిన తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి సెప్టెంబర్ 21న తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే 2022 జూన్ 28న డివిజనల్ పంచాయితీ అధికారిణి కనకదుర్గ,బుగ్గారం గ్రామ పంచాయితీ నిధుల దుర్వినియోగం విషయంలో చేపట్టిన విచారణ సమయంలో బుగ్గారం సర్పంచ్ అనుచరులు,పాలకవర్గం సభ్యులు హంగామా సృష్టించి దాడులు చేసే ప్రయత్నం చేశారని ఎస్సైకి మరో రెండు వేర్వేరు పిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదులపై కూడా ఎస్సై తీగల అశోక్ కేసు నమోదు చేయలేదు. జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం కావడంతో చుక్క గంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయించారు. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ యొక్క చైర్‌పర్సన్ అయిన జస్టిస్ గండా చంద్రయ్య ఈ మేరకు భాదితుడు చుక్క గంగారెడ్డి ఫిర్యాదును పరిశీలించి పూర్వపరాలు తెలుసుకొని ఎస్సైకి తగు ఆదేశాలతో ఆర్డర్ జారీ చేశారు. అట్టి ఆర్డర్ ప్రతులు ఫిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డికి శనివారం అందాయి. 2022 మే 01న బాధితుడిపై జరిగిన హత్యాయత్నం దాడి కేసులో నిందితుల పేర్లు తొలగించకూడదని, బాధితుడు చేసిన మరోరెండు ఫిర్యాదు లపై కూడా తక్షణమే తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని బుగ్గారం ఎస్సైని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ జస్టిస్ గుండా చంద్రయ్య ఆదేశించారు.




# సామాజిక తనిఖీ

**- ఉపాధీ హామీ పనులలో అవినీతి జరిగిందని ప్రజా వేదికలో మడక గ్రామస్థుల ఆరోపణ**

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామాలలో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధీ పథకం ద్వారా జరిగిన పనులపై గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించగా శనివారం మండల కేంద్రంలో సామాజిక తనిఖీలో భాగంగా ప్రజా వేదిక నిర్వహించారు. పలు గ్రామాల సామాజిక తనిఖీ చేసిన నివేదికను ప్రజా వేదికలో తెలిపారు. ఇందులో మడక ఆరు నెలలకు సుమారు ఒక కోటి పైన రూపాయలు పనులు జరగగా ఇందులో మొక్కల పెంపకం సంరక్షణ కొరకు ట్యాంకర్‌తో నీళ్ళు పోసిన బిల్లులపై అలాగే సదరు పనులలో ఇలాంటి రికార్డు లేక ఫీల్డ్ పైన మొక్కలు, ట్యాంకర్‌తో నీళ్ళు పోసిన ఫోటోలు లేక సుమారు ఆరు లక్షల రూపాయల పేమెంట్ అయిందన్నారు. గ్రామ సర్పంచ్ భర్త అయిన మేడగోని కొమురయ్య ప్రత్యేకమైన జాబ్ కార్డు తీసుకుని 360 రోజుల కూలీ పనిచేసినట్లు 77వేల రూపాయల పేమెంట్ తీసుకున్నారని సామాజిక తనిఖీలో తెలుపగా దీనిపై గ్రామస్థులు మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య ఎంపిటిసి భర్త లక్షల రూపాయల అవినీతి జరిగిందని ఈ డబ్బులపై పూర్తిగా పరిశీలించి అవినీతి అయిన డబ్బులను రికవరీ చేయాలని ప్రజా వేదికలో గ్రామస్థులు కోరారు. నామ్‌సానిపల్లి గ్రామంలో నర్సరీలో మొక్కల పెంపకంపై ఎలాంటి రికార్డు లేక నాలుగు లక్షల 42వేల రూపాయల పేమెంట్ అయ్యిందని ప్రజా వేదికలో తెలిపారు. పలు గ్రామాల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, జడ్‌పిటిసి గంట రాములు యాదవ్, డిఆర్‌డివో శ్రీధర్, విజిలెన్స్ జిల్లా అధికారి కొమురయ్య, అబుడ్స్ మెన్ శ్రీకాంత్, ఏపిడి సత్యనారాయణ, ఎంపిడివో సత్తయ్య, ఎస్ఆర్పీ కొమురయ్య, ఏపివో కొమురయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# డిగ్రీ ప్రవేశాలకు చివరి ప్రత్యేక అవకాశం




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** డిగ్రీ ప్రవేశాలకు దోస్త్ ద్వారా ప్రత్యేక చివరి అవకాశం 25 అక్టోబర్ నుండి 28 వరకు కలదని ఇప్పటికే వివిధ కళాశాలల్లో చేరి సిసి ఓటిపి చెప్పిన విద్యార్థులు దీనికి అర్హులు కారు. ఇప్పటివరకు దోస్తు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని విద్యార్థులను ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని దీనిని ఇంటర్ పూర్తయిన వారు,పాలిటెక్నిక్ డిప్లమా పూర్తి అయిన వారు వినియోగించుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వై.సత్య కోరారు. 2022-23 విద్యాసంవత్సరానికి ఇదే చివరి అవకాశం అని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు వెంటనే తమ సర్టిఫికేట్స్‌తో కళాశాలలో సంప్రదించాలని కోరారు. ఆదివారం, సెలవు దినాలలో సైతం విద్యార్థుల సౌకర్యం కోసం సిబ్బంది అందుబాటులో ఉంటారని వెంటనే వారిని సంప్రదించి ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఆధార్ లింక్ కలిగి ఉన్న ఫోన్ అందుబాటులో ఉంచుకోవాలని,ద ోస్తు ప్రవేశాలలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా కళాశాల నందు విహెచ్ఎల్సీ సెంటర్ అందుబాటులో ఉందని దాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. కళాశాల ప్రవేశాల కొరకు ప్రిన్సిపల్ నెం. 9949136656, సహాయ సిబ్బంది నెం. 9440933848, 9866078290 లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డా.వై.సత్యనారాయణ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

# ఖాతాదారుల సేవలే గాయత్రి బ్యాంకు లక్ష్యం

**- అందరి కృషితోనే బ్యాంకుకు అవార్డులు**

**- గాయత్రి బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్**



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** ఖాతాదారుల సేవలే గాయత్రి బ్యాంకు ముఖ్య లక్ష్యమని గాయత్రి బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారులు,ప్రజలందరి సహకారంతోనే ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఉత్తమ అవార్డులు సాధిస్తుందని అన్నారు. ఇటీవలే కో ఆపరేటివ్ రంగంలో రెండు విభాగాల్లో బ్యాంకింగ్ ఫ్రాంటియర్స్ 2022 అవార్డులకు గాయత్రి బ్యాంకు ఎంపికై,రెండు అవార్డులు కైవసం చేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. అవార్డులను బ్యాంక్ చైర్మన్ ముత్యాల లక్ష్మణ్‌రెడ్డి,సీఈవోగా తాను అందుకున్నట్లు తెలిపారు. దేశంలో చివరిగా స్థాపించిన ఓ ఆపరేటివ్ బ్యాంకు నేడు తెలంగాణ రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచి,రూ.1200 కోట్ల డిపాజిట్లు,870 కోట్ల రుణ విలువ కలిగి,2070 కోట్ల వ్యాపారాన్ని సాధించామన్నారు. బ్యాంకులో ఖాతాదారుడిగా ఉన్న వారు ప్రమదవశాత్తుగా మృతి చెందితే ఆ కుటుంబానికి లక్ష రూపాయల ఇన్సురెన్సు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అవార్డులు అందుకున్నందుకు గానూ,పలువురు సీఈవో శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ సమావేశంలో అడ్మినిస్ట్రేషన్ జనరల్ మేనేజర్ శ్రీలత తదితరులున్నారు.

# నకిలీ సర్టిఫికేట్లకై సోదాలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** ఫేక్ సర్టిఫికేట్ కేసులో జగిత్యాల పట్టణంలోని నల్గొండ పోలీసుల సోదాలు నిర్వహించారు. పట్టణంలోని స్టూడెంట్ అకాడమీ ఎడ్యుకేషన్ సొసైటీలో తనిఖీలు నిర్వహించగా పలు యూనివర్సిటీలకు సంబంధించిన పత్రాలు,మరికొన్ని సర్టిఫికేట్లు స్వాధీనం చేసుకున్నారు. స్టూడెంట్ అకాడమీ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకుడు ఖలీల్‌ను అదుపులోకి తీసుకుని నల్గొండకు తరలించినట్లు సమాచారం.

# పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి మండల అధ్యక్షుడు వరుణ్

**సారంగాపూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి,గణేశపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాణోత్ వంశీ,గుండుగుల రాజేశ్ వారి కుటుంబాలని పరామర్శించి వారికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు బద్దెల గంగరాజం,మండల యువ మోర్చా అధ్యక్షుడు దీటి వెంకటేష్,మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్,మండల యువమోర్చా కార్యదర్శి సుంకం వేణు,బూత్ అధ్యక్షుడు అల్లెపు చిరంజీవి, గిరిజన మోర్చా నాయకులు అంజి,బాణోత్ శేఖర్, ఇడగొట్టు సంతోష్, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



# బినామి మీసేవా కేంద్రాలపై చర్యలు తీసుకోండి

**- తాహాసీల్దార్‌కు డిసిసి అధికార ప్రతినిధి వినతి**

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలోని మీసేవా కేంద్రాల్లో బినామి వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా నడుచుకుంటున్నారని మీసేవా కేంద్రాలపన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ శనివారం తాహసీల్దార్ బండి ప్రకాశ్‌కు వినతిపత్రం అందించారు. బినామి మీసేవా కే ంద్రాలు నడిపిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ప్రజల వద్దనుండి అధిక ధరలను వసూలు చేస్తున్నారని అదేవిధంగా ప్రభుత్వ కార్యాకలాపాల నిర్వాహణ ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఆప్ లోడింగ్‌తో పాటు పలు ధృవపత్రాల జారీలో అనేక అవకతవకలు జరుగుతు న్నాయని అమ్మకానికి అన్ని దృవపత్రాలు బినామీల కనుసన్నల్లో మంథని మీసేవా కే ంద్రాల్లో నడుస్తున్నాయని ఆయన పేర్కొ న్నారు. మంథని మండలంతో పాటు



మున్సిపల్ పరిధిలో 7 మీసేవా కే ంద్రాలు ఉండగా వాటిలో 4 మీసేవాల కేంద్రాలు బినామిల పేరుతో నడుస్తున్నాయన్నారు. లైసెన్సు హక్కులు ఉన్నవారు కాకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా మీసేవా కేంద్రాలను కొనుగోలు చేసి బినామి వ్యక్తులు నిర్వహిస్తు న్నారని దీనితో లీజు దారులు ప్రజల వద్దనుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పైరవీలు చేస్తామని పెపి ్ర ధరఖాస్తులు అప్‌లోడ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో మంథని మున్సి పల్‌లో ఇండ్లు లేకున్నా ఒక విలువైన ప్రభుత్వ స్థలంలో ఇండ్లు ఉన్నట్లుగా సెల్ఫ్‌అసిసె ్మంట్ పేరిట బోగస్ ఇంటిపన్ను రసీదులు సృష్టించిన విషయం తెలిసిందేనని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ లీజు స్థలాలకు కూడ ప్రభుత్వ జివో 58.59కి విరుద్దంగా ప్రభుత్వ స ్థలాలు అంటూ పత్రాలను కొన్ని మీసేవాల కేంద్రాల అప్‌లోడ్ చేయటం జరిగిందన్నారు. ఇప్పటికైన వీటిపైన అధికారులు స ్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా మంథని మండలం మున్సిపల్‌లో కొనసాగుతున్న బినామి మీసేవా కేంద్రాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఉన్నత ప్రమాణాలతో విద్యను బోధించాలి

**-జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ**

కోనరావుపేట,ప్రభాతవార్త:





విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యను బోధించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధాకృష్ణ సూచించారు. శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఉన్నత పాఠశాలతో పాటు ప్రైమరీ పాఠశాలలో జరుగుతున్న బోధన విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రితీలో పాఠాలను బోధించాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే లక్ష్యం పెట్టుకోని ముందుకు సాగాలన్నారు. అప్పుడే సమాజంలో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సర్కారు బడుల్లో విద్యార్థులు సకల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలల కంటే నాణ్యమైన విద్యా బోధనను అందిస్తున్నామన్నారు. ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, మధ్యహ్నా భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. గతంలో కంటే ప్రస్తుతం సర్కారు బడుల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందన్నారు.దీనికి తోడుగా విద్యార్థుల తల్లిదండ్రుల పెట్టుకున్న నమ్మకాన్ని ఉపాధ్యాయులు నిలబెట్టాలన్నారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగితెలుసుకోవడంతో పాటు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల విద్యాధికారి దూస రఘుపతి, ప్రధానోపాధ్యాయులు స్వప్న,పద్మజ ఉన్నారు.

## 2.50 లక్షల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త



జగిత్యాల పట్టణ 17వ వార్డుకు చెందిన తీరునగరి రమాదేవి బ్రెయిన్ ట్యూమర్‌తో భాద పడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తం 2.50 లక్షల ఎల్వోసి శనివారం రమాదేవి కుటుంబ సభ్యులకు అందజేసిన జగి త్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆవారీ శివ కేసరి బాబు, నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్ ఆదేశానుసారం జిల్లాలో "స్వచ్ఛ్ భారత్ మిషన్ అర్బన్" కార్యక్రమం

**తడి, పొడిచెత్తను వేరు చేయుటకు అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

"స్వచ్ఛ్ భారత్ మిషన్ అర్బన్" కార్యక్రమంలో భాగంగా శనివారం వార్డు నెం.37 టాక్సీల హైస్కూల్,34 శ్రీ చైతన్య హైస్కూల్‌లో,14వ వార్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు ఇంటియందు తడిచెత్త,పొడిచెత్త వేరు చేయుటకు



అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతు భాధ్యతగా గృహిణిలు ఇంటియందు పురపాలక సంఘ కార్యాలయం నుండి ఇవ్వబడిన ఆకుపచ్చ రంగు డబ్బాలో తడిచెత్త(చెడిపోయిన కూరగాయాలు, కోడి గుడ్డు బుర్రలు,పండ్ల తొక్కలు,వండిన వంటకాలు),నీలం రంగు డబ్బాలో పొడిచెత్త(పేపర్, ప్లాస్టిక్ గ్లాసులు,తర్మాకోల్,రబ్బర్)లను వేరుచేసి అలా వేరుచేసిన తడిపొడి చెత్తను మున్సిపల్ పారిశుద్ధ్య వాహనానికి అందించి పర్యావరణానికి హాని కలిగించకుండా సహకరించుటకు కోరినారు.ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ కూతురు పద్మ,మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాల యెల్లం,మెప్మా ఎఒ శ్రీనివాస్ గౌడ్,డిఎంసి సునిత, టిఎంసి రజిత,వార్డు ఆఫీసర్ ఎం.రాజశేఖర్, ఎమ్మెఎస్ ఆపరేటర్ చందు,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లు,పాఠశాలల యాజమాన్యం వీరి వెంట ఉన్నారు.

## వ్యాపారుల శ్రమను దోచుకు తింటున్న ఎమ్మెల్యే దాసరి

**-నిబంధనలకు విరుద్ధంగా పన్నులు వసూలు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



చిరువ్యాపారస్తుల శ్రమను దోచుకుతింటూ వారి నడ్డి విరుస్తూ జీవో 147కు నిబంధనలకు విరుద్ధంగా పన్నులు ఇష్టానుసారం అత్యధికంగా వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త రమేష్‌పై కాంగ్రేస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రేస్ మున్సిపల్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ గతంలో ఇంటిపన్ను 500 ఉంటే ప్రస్తుతం 5వేలు వసూలు చేస్తున్నారని, వ్యాపారస్తుల లైసెన్స్ ఫీజులు సంగిల్ లైన్‌కు మూడురూపాయలు డబుల్‌లైన్‌కు నాలుగు రూపాయలు ఉంటే ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కి మున్సిపల్ తీర్మానం చేసి ప్రజలు, వ్యాపారస్తులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడిపోతుంటే పట్టించికున్న పాపాన పోలేదన్నారు. ఇల్లు నిర్మాణం చేయాలంటే భయపడుతున్నారని, ఎంతోమంది ఇల్లు కట్టలేని పరిస్థితి ఏర్పా డిందన్నారు. ఎమ్మెల్యే అవినీతి పాల్పడుతున్నారని ఆరోపించారు. పూసాల రోడ్డులోని ఇరువైపుల ఇండ్లను కూలగొట్టి ఇంతవరకు రహదారి నిర్మాణాలు చేయకపోవడం శోచనీ యమన్నారు. జడ్పీటీసీ మినుపాల స్వరూపారాణి ప్రకాష్‌రావు, మాజీ సర్పంచ్ అన్నయ్యగౌడ్, సాయిరి మహేందర్, ధన్నాయక్ దామోదర్, ఊట్ల వరప్రసాద్, పన్నాల రాములు, కుమార్‌కిషోర్, కౌన్సిలర్లు గొట్లం లక్ష్మిమల్లయ్య, రాజయ్య, నిషాద్‌రఫీక్, రాజు, సునీత, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండల 37మంది యువకుల రక్తదానం

**పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన**
**ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణం**

చిగురుమామిడి, ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ గారి ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించినట్లు చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. వీరి నేతృత్వంలో మండలానికి చెందిన 37మంది యువకులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారని వారు తెలిపారు.



రక్తదానం చేసిన యువకులను అభినందించిన సీపీ సత్యనారాయణ వారికి రక్తదాన అభినందనల సర్టిఫికేట్‌లు అందజేసి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, విధి నిర్వహణలో తమ ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించి, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని సీపీ అన్నారు. చిగురుమామిడి మండలం నుండి



రక్తదాన శిబిరానికి ఇంత పెద్ద ఎత్తున యువకులు హాజర వడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కరుణాకర్‌రావు, తిమ్మాపూర్ సీఐ శశిధర్‌రెడ్డి, రక్తదానం చేసిన దాతలు మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎండీ ఖాజామొయినొద్దిన్, వివిధ రాజకీయపార్టీల నాయకులు కత్తుల రమేష్, దుడ్డెల లక్ష్మినారాయణ, గుజ్జుల తిరుమల్‌రెడ్డి, కానిగంటి సత్యనారాయణరెడ్డి, పిట్టల శ్రీనివాస్, గంప చంద్రశేఖర్. ఇనుకొండ లింగారెడ్డి, బండారుపల్లి రాజు, కుమార్, పవన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలిపింది.

**19వ సారి రక్తదానం చేసిన ఎస్సైకి సీపీ అభినందనలు**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా 19వ సారి రక్తదానం చేసిన ఎస్సై దాస సుధాకర్‌ను సీపీ సత్యనారాయణ, ఏసీపీ కరుణాకర్‌రావులు ఈ సందర్భంగా అభినందించారు. తాను భవిష్యత్‌లో మరిన్ని సార్లు రక్తదానం చేయటానికి సిద్దంగా ఉన్నట్లు సుధాకర్ తెలిపారు.

## చౌటుప్పల్‌లో జగిత్యాల టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం టిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం చేశారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీజిఆర్ దేశాయ్ మాజీ మున్సిపల్ చైర్మన్ జగిత్యాల,మానాల కిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయి బ్రాహ్మణ సంఘం ఐక్యవేదిక,పోతంశెట్టి సతీష్‌రాజు సీనియర్ న్యాయవాది పుల్లూరి సత్యనారాయణ అధ్యక్షులు జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం వారు పాల్గొన్నారు.

## రూ.10 లక్షల తపాలా భీమా చెల్లించిన జడ్పీటీసీ పూర్మాని మంజుల రామలింగారెడ్డి

**- జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపిన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

భారత తపాలా శాఖ కొత్తగా టాటా ఏఐజీతో కలిసి రూ.10 లక్షలతో ప్రవేశపెట్టిన తపాలా భీమా పాలసీ ప్రీమియం చెల్లింపులను శుక్రవారం జడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి శుక్రవారం తంగళపల్లి మండల విలేకరులకు, మండల టిఆర్ఎస్ కార్యకర్తలకు తనవంతుగా ఒక్కొక్కరికి రూ.399ల ప్రీమియం చెల్లింపులను చేసి పాలసీలను కట్టించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ భారత తపాలాశాఖ కొత్తగా ప్రవేశపెట్టినటువంటి రూ.10 లక్షల తపాలా భీమా పాలసీని ప్రతిఒక్కరూ చేయించుకోవాలన్నారు. ఈ భీమా పాలసీలో భాగంగా యాక్సిడెంటల్ డెత్ గానీ, శాశ్వత మొత్తం వైకల్యం గానీ, శాశ్వతంగా పాక్షిక వైకల్యంగానీ, పక్షవాతం గానీ సంభవించినట్లయితే బాధితులకు రూ.10 లక్షల తపాలా భీమా వస్తుందని అన్నారు. అలాగే ప్రమాదంలో ఏదైనా గాయాలకు గురైన రూ.60 వేల నుండి 1 లక్ష వరకు ప్రీమియం అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా మండల విలేకరులు, టిఆర్ఎస్ కార్యకర్తలు జడ్పీటీసీ పూర్మాని మంజుల రామలింగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోస్టల్ సూపరిండెంట్ వై.వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, మేలవర్శల్ భూమిరెడ్డి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు శ్రావణి, సంజీవ్, కనకయ్య, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామగౌడ్, టిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు చిలువేరు సంజీవ్, సిలివేరి చిరంజీవి, శోభన్, టిఆర్ఎస్ నాయకులు రంగు ప్రసాద్, గంగం ప్రశాంత్, పన్యాల శ్రీనివాస్‌రెడ్డి, చందర్‌రావు, చంటి, అమర్, రాజు, వెంగళ రమేష్, భానుమూర్తి, ఆగంరావు, రఘు, సద్ద రోజా, తదితరులు పాల్గొన్నారు.



## తపాలా భీమా ప్రీమియంలో విండో చైర్మన్ సాగర్ రావు ప్రోత్సాహం

*మల్యాల, ప్రభాత వార్త:*

కేవలం రూ. 399 లకే రూ. 10 లక్షల భీమా సౌకర్యం గల తపాల భీమా పథకంలో చేరే రైతులకు తన వంతుగా సగం ప్రీమియం సొమ్మును చెల్లిస్తానని మల్యాల మండలం పోతారం సింగిల్ విండో చైర్మన్ అయిలనేని



సాగర రావు తెలిపారు. శుక్రవారం పోతారంలో తపాల భీమా పథకంపై పోస్టల్ అధికారులు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ... ఈ సందర్భంగా సింగిల్ విండో పరిధిలోని సుమారు 200 మంది రైతులకు తపాల భీమా నమోదు కార్యక్రమాన్ని అమలు చేసేందుకు తాను తనవంతు సాయం సగం ప్రీమియం సొమ్ము రూ. 250 చొప్పున అందజేస్తానని వెల్లడించారు. ఈ పథకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నందున అర్హులైన వారు భీమా చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా విండో చైర్మన్ సాగర రావు భీమా నమోదుకు రైతులను ప్రోత్సాహించడం సంతోషకరమని పోస్టల్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన ఈ తపాలా భీమా వల్ల కలిగే ప్రయోజనాలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పోతారం సర్పంచ్ రాసమల్ల హరీష్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని గెలిపించాలని పాదాభివందనం చేసిన శివకుమార్ గౌడ్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

తెలుగింటి ఆడబిడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని ఆదరించి ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివ కుమార్ గౌడ్ ఓటర్లకు పాదాభివందనం చేసి వేడుకున్నారు. మునుగోడు నియోజకవర్గం మునుగోడు మండలం రత్పల్లి గ్రామం నందు కోట్ల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్సీతో రత్పల్లి గ్రామ ఇంచార్జీ పత్తి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటి, గ్రామస్థులతో కలిసి గడప గడపకి ఎన్నికల ప్రచారం చేశారు. శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ పాల్వాయి స్రవంతిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్థులకు పాదాభివందనాలు చేశారు. ఈ కార్య క్రమంలో ఎన్ఎస యుఐ జిల్లా కార్యదర్శి ఇమ్రాన్, వీణవంక మండల నాయకులు చింతల హరీష్ రెడ్డి, జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేశోరాం బోనస్ చర్చలు సఫలం

**- మెనేజ్‌మెంట్‌తో భేటీ అయిన యూనియన్ అధ్యక్షులు బయ్యపు**

*పాలకుర్తి, ప్రభాతవార్త.*

కేశోరాం సిమెంట్ గుర్తింపు సంఘం కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ చర్చలు సఫలం అయ్యాయి. యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి తన సహచర యూనియన్ నాయకులతో కలిసి శుక్రవారం కంపెనీ అధికారులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అయిదు, ఆరు గంటల సమయం పాటు జరిగిన చర్చల అనంతరం యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. ఈ నెల 28న కార్మికులకు బోనస్ చెల్లించనున్నారు. 48,500 రూపాయలను ప్రతీ కార్మికుడు దీపావళి బోనస్ కింద అందుకోనున్నారు. నిన్నా మొన్నటి వరకు బోనస్ పై నెలకొన్న ఉత్కంఠకు తెర పడింది. యాజమాన్యం ముందుగా విడతల వారీగా బోనస్ చెల్లిస్తామని యూనియన్ నాయకుల ముందు ప్రతిపాదనలను పెట్టింది. ప్రస్తుతం కంపెనీ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని యాజమాన్యం యూనియన్ నాయకులకు విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతిపాదనకు నాయకులు అంగీకరించలేదు. ఒకేసారి చెల్లించాలని, రెండు రోజులు ఆలస్యమైన ఇబ్బంది లేదనేటువంటి విషయాన్ని యాజమాన్యంతో చర్చించారు. ఎట్టకేళకు సుదీర్ఘ చర్చల అనంతరం సఫలం అయ్యాయి. అలాగే ప్రతి కార్మికునికి గతంలో లాగా స్వీట్ పంపిణీ కూడా ఉంటుందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం స్వీట్లు అందే అవకాశాలున్నాయని యూనియన్ నాయకులు మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

## కొత్త మండలం ఏర్పాటు

*పాలకుర్తి, ప్రభాతవార్త.*

పాలకుర్తి మండలంలో నుంచి మూడు గ్రామాలు విడిపోయి కొత్త మండలం ఏర్పడింది. పాలకుర్తి మండలం కొత్తగా ఏర్పడ్డ సమయంలో ధర్మపురి నియోజక వర్గంలోని ముంజంపల్లి, మారేడుపల్లి, ఉండేడ గ్రామాలు పాలకుర్తి మండలంలో కలిశాయి. అయితే ఇటీవల ప్రభుత్వం కొత్త మండలాలను ఏర్పాటు చేయడంతో ఈ మూడు గ్రామాలు తిరిగి ఎండపల్లి పేరుతో కొత్తగా ఏర్పడుతున్న మండలంలో కలిశాయి.

## ప్రజాబంధు మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతి రావు మృతి తీరని లోటు

**స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కరీంనగర్,జగిత్యాల నియోజకవర్గాల మాజీ శాసనసభ్యులు, ప్రజాబంధువు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకుడు వెలిచాల జగపతి రావు మృతి తీరని లోటని స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్ విచారం వ్యక్తం చేశారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని అన్నారు.తెలంగాణ ప్రాంతానికి నీటిపైన,నిధుల కేటాయింపుపైన జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ స్వరాష్ట్రం ఏర్పడాలని ఎన్నో పత్రికల్లో వ్యాసాలు రాసి తెలంగాణ ప్రజలను జాగృతి చేసిన గొప్ప నాయకుడని అభివర్ణించారు.ఉమ్మడి కరీంనగర్‌లో ఎన్నో పదవులను అలంకరించి ఆ పదవులకే వన్నె తెచ్చారని కొనియాడారు.జిల్లాలోని నిరుద్యోగులకు వేలాది మందికి ఉద్యోగాలు ఇప్పించారని,ఎందరికో నిరుద్యోగ యువతకు ఆర్థిక సాయం చేశారని గుర్తు చేశారు.అలాంటి మహానుభావుడి మరణం బాధకరమని ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రకటించారు.వీరితో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్ ఉన్నారు.

## లేగ దూడను చంపిన చిరుత పులి

**- భయాందోళనలో రైతులు, గ్రామస్తులు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని ఇందిరానగర్‌లో లేగ దూడను చిరుత పులి



చంపితిన్న ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన దొగ్గల నాంపల్లికి చెందిన లేగ దూడను పొలం వద్ద చిరుత దాడిచేసి చంపింది. నాంపల్లి ఉదయం పొలం వద్దకు వెళ్లి చూసేవారికి లేగ దూడ చనిపోయి విగత జీవిగా పడి ఉంది. ఈ సమాచారాన్ని గ్రామస్తులకు తెలియజేయడంతో గ్రామ సర్పంచ్ పిట్ల నాగరాజు, సెక్షన్ ఆఫీసర్ భూలక్ష్మి తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఘటన స్థలంలో చిరుత పాదముద్రలను గుర్తించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, చుట్టుపక్కల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ యువ నేత రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

రాష్ట్ర టిఆర్ఎస్ యువ నేత మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి



చెందిన బిల్డర్ కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని నర్సింగాపూర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో రాకేష్ రెడ్డి సైన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకుడు పోతరవేన సతీష్ కుమార్, మహేందర్, రంజీత్, రాజు, కృష్ణం రాజు, శ్రీధర్ రెడ్డి, తేజా రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో 5కె రన్

*వీణవంక, ప్రభాత వార్త:*

పోలీసుల అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకుని వీణవంక ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కోర్కల్ గ్రామం నుండి పోలీస్ స్టేషన్ వరకు 5 కె రన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ జె. సురేష్, ఇల్లందకుంట ఎస్ఐ తోట తిరుపతి, సర్పంచులు నీల కుమార్, పోతుల నర్సయ్య, మర్రి వరలక్ష్మి స్వామితో ఉప సర్పంచ్ భానుచందర్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్.ఆర్. శంకరన్, కొమురం భీమ్ జయంతి వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
పట్టణంలోని గాంధీ చౌరస్తాలో శనివారం గురుకుల పాఠశాల వ్యవస్థాపకులు ఐఏఎస్ ఎస్.ఆర్.శంకరన్, ఆదివాసి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొమురం భీమ్ జయంతి వేడుకలు దళిత రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1984లో ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాక దళిత ఆదివాసి అభ్యున్నతికి బాటలు వేసే అత్యంత సాహసోపేతమైన నిర్ణయాలు ఎన్నో చేసిన ఎస్ఆర్ శంకరన్ ఒక్క సంవత్సరంలోనే దాదాపు 120 ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేసిన ఐఏఎస్ అధికారుల చరిత్రలో అరుదైన సందర్భంగా మిగిలిపోయారు. అలాగే దివంగత సిఎం ఎన్‌టిఆర్ హయంలో సుమారు 50 నుంచి 60 గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసి నిరుపేద బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అదే విధంగా ఆదివాసి ముద్దుబిడ్డ స్వర్గీయులు కొమురం భీమ్ జల్ జంగల్, జమీన్ నినాదంపై పోరాటం చేసి అసువులు బాసారని అన్నారు. అదే విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కేసీఆర్ చిన్న జిల్లాలతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేరుతో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాగా ఏర్పాటు చేయడాన్ని హర్షనీయమని తెలుపుతూ సిఎం కేసీఆర్‌కు అంబాల ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ కోడిగుటి మొగిలయ్య, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, నోముల కేశవరెడ్డి, జీడి మల్లేష్, అంబాల రాజయ్య, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు, యువ నాయకులు బండారి ప్రశాంత్, మార్క స్వరాజ్ మహమ్మద్ బషీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూ మిలీనియం ప్లే స్కూల్‌లో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్‌లో ప్రముఖ పిల్లల డాక్టర్ కట్టంగూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు పరిశుభ్రత ఆరోగ్యం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ మిలీనియం ప్లే స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్యం జాగ్రత్తలు అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ....పిల్లలు ఎక్కువగా చల్లని నీళ్ళ త్రాగకూడదని ప్రతి గంటకోసారి చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచనలను పాటించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా మన నివాస ప్రాంతాలలో ఎలాంటి మురుగు నీరు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలకు సూచించారు. ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ఎప్పటికప్పుడు పాటించాలని అప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం డాక్టర్ దేవేందర్ రెడ్డిని న్యూ మిలీనియం ప్లే స్కూల్ చైర్మన్ తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, టీచర్స్, లావణ్య, శారద, మమత, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం కావాలి

**-- తడి, పొడి చెత్తపై అవగాహన**

**-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ఇంటి పరిసరాల పరిశుభ్రతే ప్రజల లక్ష్యం కావాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ సర్వేక్షన్ లో భాగంగా 7, 15వ వార్డులలో తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... మహిళలు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, అలాగే మీ కుటుంబాలు అనారోగ్యానికి గురి కాకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు, పూల మొక్కలు పంపిణీ చేసి స్థానిక కస్తూర్బా విద్యోదయ పాఠశాలలో పిల్లలకు మంచిగ చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అలాగే మీరు కూడా తల్లిదండ్రులకు పరిశుభ్రత గురించి, అనారోగ్యానికి గురికాకుండా ఇంటిలో, ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తల్లిదండ్రులకు తెలుపాలని పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు పొనగంటి సారంగం, పాతకాల రమేష్, ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పాడి రైతుల ఎదుగుదలే ప్రభుత్వ లక్ష్యం

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసీఆర్ పాడి రైతులు ఆర్థిక ఎదుగుదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని శంకరపట్నం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చింతలపల్లి గ్రామ సర్పంచ్ పల్లె సంజీవ రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో మొలంగూర్ పశు వైద్య అధికారి మాధవ రావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సంజీవ రెడ్డి ముఖ్య అతిథి హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ పాడి రైతుల కోసం పాడి పశువుల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశ పెట్టి, మహిళా సంఘాల ద్వారా పాడి రైతులకు రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు పాడి రైతులు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి మాధవ రావు, సిబ్బంది ఆరిఫ్, అమీర్ ఖాన్, అనిల్, గోపాల మిత్రులు మొండయ్య, సాయి, పశు మిత్ర అనూష, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి భీమా చెక్కు అందజేత

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
మండలంలోని తాడికల్ గ్రామంలో శనివారం శ్రీ వెంకటేశ్వర పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి భీమా చెక్కును




అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం అధ్యక్షులు నరహరి రాజిరెడ్డి హజరై ఇటీవల మృతి చెందిన రావుల శ్రీకాంత్ కుటుంబానికి సామూహిక జీవిత భీమా పథకం కింద మృతుని కుటుంబానికి రూ. 50వేలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జనగాం అనిల్ కుమార్, సభ్యులు కచ్చకాయల సంపత్, ఆడపిల్లలు బత్తిని శ్రీనివాస్ గౌడ్, చామంతుల కుమారస్వామి, పూదరి మొగిలయ్య, బొమ్మదేని చంద్రమౌళి, ఆరెపల్లి ఓదెలు, ఉప్పరి సంపత్, ఎండి. సాహెబ్ అలీ, ఘనకులు కొరిమి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని



గుడాటి పల్లెలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయుష్మ మొలంగూర్ వైద్యశాల అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ... ఆయుష్ రీజనల్ డైరెక్టర్ బి. రవి నాయక్ ఆదేశం మేరకు శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో గల ఆయుష్ వైద్య శాల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ పరిధిలోని గులాటి పల్లెలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుష్ మందులను అందజేసినట్లు వైద్య అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిని పరామర్శించిన కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు

**వేములవాడ, ప్రభాతవార్త :**
మాతృ వియోగంతో ఉన్న బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణను కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు, టిపిఎస్‌సి మెంబర్ చంద్రశేఖర్‌రావు, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డి శనివారం పరామర్శించారు. ప్రతాప రామకృష్ణ మాతృమూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ఘనంగా మాజీ ఎంపీ నగేష్ జన్మదిన వేడుకలు







**జైనథ్, ప్రభాతవార్త**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా మాజీ మంత్రివర్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్ పుట్టిన రోజు సందర్భంగా జైనథ్ ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్,జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి వారి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి పూల బోకెను అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

**సిరికొండ:** మాజీ ఎంపీ గొడం నగేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పెంటన్న, ఉప సర్పంచ్ చిన్న రాజన్న, నర్సయ్య, రంజాన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**తలమడుగు:** మాజీ ఎంపీ గొడం నగేష్ జన్మదిన వేడుకలు తలమడుగు మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పండ్లను నగేష్ అభిమానులు, నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీటీసీ ఫోరం అధ్యక్షులు తాంసి జడ్పీటీసీ తాటిపల్లి రాజు, కనపర్తి చంద్రకాంత్, జక్కుల ప్రభాకర్, బోన్ల వెంకటస్వామి, సుంకిడి సర్పంచ్ మహేందర్‌యాదవ్, శారద స్వామి, నారాయణరెడ్డి, ఎంపీటీసీ మిశ్రమ హనుమంతు, తోటకిస్తూ ఎల్లి శ్రీనివాస్‌రెడ్డి, కీర్తికుమార్, తిరుపతి పాల్గొన్నారు.




## కావ్సీసీడ్స్ సితార బిజీ-2 వల్ల అధిక దిగుబడులు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

తలమడుగు మండలంలోని పల్లి(బి) గ్రామంలో శుక్రవారం కావ్సీసిడ్ కంపెనీకి చెందిన సితార బీసీ -2బీసీ పత్తి పంట క్షేత్ర ప్రదర్శన రైతు మామూళ్ల గంగారెడ్డి పొలంలో నిర్వహించారు. ఈక్షేత్ర ప్రదర్శనకు వివిధ మండలాల నుంచి తలమడుగు తాంసి, భీంపూర్, గుడిహత్నూర్ చుట్టు పక్కల గ్రామాల రైతులు సుమారుగా 300 మంది హాజరయ్యారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావ్సీసీడ్స్ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ పాల్గొని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతు సోదరులకు కావ్సీసీడ్స్ బిజీ2 ప్రతికూల వాతావరణంలో కూడా చెట్టుకు సుమారుగా 50 నుంచి 70 కాయలు కాసిందని, అలాగే సితార బీజీ2 పత్తికి రసంపీల్చే పురుగుల ఉధృతి తక్కువ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కంపెనీ సేల్స్ ఆఫీసర్ ప్రమోద్, డిస్ట్రిబ్యూటర్ జనకొండ శ్రీకాంత్, డీలర్స్ దశరథ్, కృష్ణ, ఉమాకాంత్ రైతులు పాల్గొన్నారు.

## ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాల సందర్శన

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

తలమడుగు మండలంలోని ఉమ్రి గ్రామంలో గల ఆశ్రమ ఉన్నత గిరిజన బాలికల పాఠశాలలో జీసీడీఓ మేస్రం ఛాయ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను, హాస్టళ్లలను సందర్శించారు. విద్యార్థులతో సమావేశమై ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబంధించిన సూత్రాలను వివరించారు. పిల్లల ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థుల డార్మెంట్రి, వంటగదిని పరిశీలించారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై ఉన్న మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఇచ్చోడ మండల కేంద్రంలోని జాతీయ రహదారి గాంధీనగర్ వద్ద చోటు చేసుకుంది. తలమడుగు మండల కేంద్రానికి చెందిన భూమన్న తన భార్య శైలజలతో కలిసి నిర్మల్ నుంచి ద్విచక్ర వాహనంపై ఆదిలాబాద్ వెళ్లే క్రమంలో గాంధీనగర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో భూమన్న భార్య శైలజ తలపై నుంచి లారీ వెళ్లడంతో తల నుజ్జునుజ్జు అయి మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు. భూమన్న విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈమేరకు పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మద్దతు ధరపై ప్రత్యేక అవగాహన

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**



ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తలమడుగు మండల కేంద్రంలో గల రైతు వేదికలో పత్తి కొనుగోళ్లపై జిల్లా మార్కెట్ అధికారి శ్రీనివాస్ ప్రత్యేక అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిని మార్కెట్ తీసుకొచ్చేటప్పుడు ఆరబెట్టుకొని తక్కువ తేమ శాతంతో తీసుకురావాలన్నారు. సీసీఐకి పత్తి అమ్ముకునే ముందు రైతులు ఒరిజినల్ రైతు గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని కోరారు. గుర్తింపు కార్డు లేని పక్షంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారితో జారీ చేయబడిన ఒరిజినల్ ధ్రువీకరణ పత్రం తప్పకుండా తీసుకు రావాలని కోరారు. ఈఅవగాహన కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి వెంకన్న, వ్యవసాయాధికారి మహేందర్, రైతుబంధు అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ మిత్ర కోఆర్డినేటర్ రమాకాంత్ యాదవ్, ఏఈఓ సరిత రైతులు పాల్గొన్నారు.



## అమ్మవారి సేవలో వేణుగోపాలచారి

**బాసర, ప్రభాతవార్త**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక అధికార ప్రతినిధి, మాజీ ఉమ్మడి జిల్లా ఎంపి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునుగోడు ఎన్నికల ప్రచారానికి బయల్దేరి మార్గ మధ్యంలో అమ్మవారిని దర్శించుకొని ఎన్నికల్లో విసయం ప్రసాదించాలని వేడుకున్నారు. ఈయన వెంట స్థానిక నాయకుడు సంజీవ్‌రావు దేశముఖ్, చిన్న దొడ్డి నాగరాజు, అధికార పార్టీ నాయకులు ఉన్నారు.

# ఆదిలాబాద్ వార్త



## పలువురిని పరామర్శించిన బలరాం జాదవ్

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన గోతి హరిసింగ్ ఆరోగ్యం బాగోలేదన్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఇంటికి వెళ్లి కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అలాగే ఇందూరి గంగాధర్, ఈద్గాం రాజేందర్‌లకు కొన్ని రోజుల క్రితం బైక్ రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యారు. వారి ఇద్దరిని బలరాం జాదవ్ కలిసి పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలనే మనోధైర్యాన్ని భగవంతుడు వారికి ఇవ్వాలన్నారు.



## గిరిజనులకు ఎల్లప్పుడు తోడుగానే ఉంటా

**- జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

గిరిజనులకు ఎల్లప్పుడు తోడుగానే ఉంటానని జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని సచనాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల గిరిజన గ్రామమైన నడింపల్లి గ్రామంలో జడ్పీ నిధుల నుంచి మంజూరైన రూ.4లక్షల షెడ్‌ను శుక్రవారం తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా షెడ్‌ను ప్రారంభించడానికి వచ్చిన అతిథులకు గ్రామస్తులు గుస్సాడీ పండుగలో భాగంగా గుస్సాడీలతో నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారుతి, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, రమేశ్‌రెడ్డి, వెంకన్న యాదవ్, పనాజీ సంతోష్, షాంపూ దివాకర్, బాలాజీ, పోశెట్టి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన వ్యక్తికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.3000 జరిమానా

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

మైనార్ బాలికను కిడ్నాప్ చేసి, బంధించి, మానభంగం చేసిన వ్యక్తికి 10 సంవత్సరాలు జైలు శిక్ష రూ.3000 వేలు జరిమానా పోక్సో న్యాయమూర్తి డి. మాధవి కృష్ణ విధించారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఒక మైనబర్ బాలిక ఐదవ తరగతి వరకు చదివి ఆర్థిక ఇబ్బందులతో చదువు మానేసి కూలీ పని చేసుకుంటు ఉండగా తన 16వ సంవత్సరంలో నేరస్తుడు లంక రాకేష్ (23) ఖానాపూర్‌కు చెందిన వ్యక్తి. అమ్మాయితో చనువు పెంచుకొని ప్రేమ, పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి 2019 జూలై 27న రామాలయం వద్ద పసుపు తాడుమెడలో వేసి అక్కడే పక్కన గల షెడ్డులో ఉంచి మూడు రోజులుగా బలవంతంగా పలుమార్లు అత్యాచారం చేసినాడు. తన తల్లి దరఖాస్తు మేరకు ఎస్సై గుణవంతరావు కేసు నమోదు పోక్సో కింద అరెస్ట్ చేయగా డీఎస్పీలు డేవిడ్, ఏసుదాస్, ఎన్ఎస్ఎస్ వి వెంకటేశ్వరరావు దర్యాప్తు చేసి నివేదిక సమర్పించారు. ఈ కేసులో సీడీఓ టి రవీందర్ సింగ్ సాక్షులను ప్రవేశ పెట్టగా ప్రత్యేక పీపీ ముస్కు రమణారెడ్డి 16 సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా శుక్రవారం కోర్టు న్యాయమూర్తి డి మాధవి కృష్ణ తీర్పు వెలువరించి మానభంగం చేసిన వ్యక్తికి 10 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్షణ, రూ.3000 జరిమానా విధించారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- రాష్ట్ర అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్, ప్రభాతవార్త :

పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం రోజు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్‌లు హాజరై అమరవీరుల స్మారకార్థం కాగడను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. అమరవీరులకు వందనం చేస్తూ వారి ప్రాణ త్యాగాలు వెలకట్టలేనిదని, వారి త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని, మీరు లేనిలోటు మీ కుటుంబాలకు పూర్తిచేయలేమని, తెలంగాణ ప్రభుత్వం తరపున అండగా ఉంటామని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉందని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అల్లంపెల్లి అటవీ ప్రాంతంలో 1987లో పోలీసులపై మావోయిస్టులు దాడిచేసి పది మంది అమరవీరులైన సమయంలో జడ్పి చైర్మెన్ హోదాలో ఉట్నూర్‌లో ఉన్నానని గుర్తుచేశారు. నిర్మల్ జిల్లాకు చెందిన 20 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులు కావడం బాధగా ఉందన్నారు. అనంతరం పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు.



**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..**

పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీసు వ్యవస్థ అని అన్నారు. ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతీ సందర్భంలోనూ పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందన్నారు.

**జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..**

అక్టోబర్ 21 ప్రాముఖ్యతను వివరిస్తూ 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిన రోజని, ఈ సమరంలో కొంతమంది పోలీసులు అమరులయ్యారని తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుందామన్నారు. 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారని అన్నారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే అమరవీరుల దినోత్సవం అని అన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు మానసిక బలాన్ని అందించడమే పోలీసు అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం అమరులైన పోలీసు కుటుంబ సభ్యులతో కలిసి వారు మొక్కలు నాటారు. అలాగే రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్‌సిసి విద్యార్థులతో కలిసి వారు జిల్లా పోలీసు కార్యాలయం నుంచి మంచిర్యాల చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కెఆర్‌కె ప్రసాద్‌రావు, వెంకటేశ్వర్లు, భైంసా ఏఎస్పీ కిరణ్ ఖారే, నిర్మల్ డిఎస్పీ జీవన్‌రెడ్డి, డిఆర్బి డిఎస్పీ రవీంధర్‌రెడ్డి, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ రమేష్, సిఐలు, ఆర్‌ఐలు, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త



## నవంబర్‌లో జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్

**- డిఈవో రవీంధర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

నిర్మల్ జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్ పోటీలు నవంబర్‌లో నిర్వహించనున్నట్లు డిఈవో రవీంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. టెక్నాలజీ, బొమ్మలు అనే ముఖ్యాంశం మీద ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీలో పురోగతి, ఏకోఫ్రెండ్లీ మెటీరియల్, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, ఆవిష్కరణ, పర్యావరణ ఆందోళనలు, ప్రస్తుత ఆవిష్కరణతో చారిత్రక అభివృద్ధి, మన కోసం గణితం అనే ఉప అంశాలపై నవంబర్ మూడో వారంలో సైన్స్‌ఫేర్ నిర్వహిస్తామని వివరించారు. దీనికోసం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. జిల్లా స్థాయిలో విద్యార్థుల కోసం సెమినార్ కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ 9440069830 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## శిశు మందిర్ పాఠశాలలో పోషకులకు అవగాహన సదస్సు

ముథోల్,ప్రభాతవార్త



ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోషకులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, విద్యాభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. పోషకులకు తల్లిదండ్రుల పాత్రపై అవగాహన కల్పించారు. పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల చదువు, పాఠశాల బలోపేతానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ విభాగ్ సహకార్యదర్శి సరుకొండ దామోదర్, పాఠశాల సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్, పాఠశాల కార్యదర్శి కంది మానాజీ, సహ కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, కోశాధికారి రోళ్ల రమేష్, ప్రధానాచారులు సారధి రాజు, పోషకులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

ముథోల్,ప్రభాతవార్త

తానూర్ మండలంలోని కోలూర్ గ్రామ రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై వ్యవసాయ శాఖ ఆధ్వరనంయలో ర ఐతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ సీజన్‌లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు అవకాశం ఉందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు లాభసాటిదని ప్రభుత్వం నుండి మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ కోసం రాయితీ ఉందని అన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు ఇచ్చే ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు దృష్టిసారించాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీహర్ష వర్ధన్‌రెడ్డి, ఏఈఓ అంబాదాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో కోలూర్ సర్పంచ్ శ్రీ చంద్రకళ శ్రీనివాస్ ర ఎడ్డి, ఎంపిటిసి సురేష్ పటేల్, రైతు బంధు అధ్యక్షులు, సభ్యులు, రైతులు భూమారెడ్డి, ధర్మేందర్, మారుతి, సాయినాథ్, అల్తాఫ్, శ్రీనివాస్‌రెడ్డి, యోగేష్, మాన్సింగ్, రాజు, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్‌ఎస్‌కు అనుకూలంగా ఉన్నోళ్లకే దళితబంధా..

**- నిర్మల్ జిల్లా తిమ్మాపూర్‌లో దళితుల ధర్నా**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

అధికార టీఆర్‌ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నోళ్లకే దళితబంధు పథకం ఇస్తారా? అంటూ నిర్మల్ జిల్లా భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామ దళితులు ప్రశ్నించారు. తాము దళితులము కాదా..? అర్హులు కాకుండా అనర్హులకు దళితబంధు ఎట్లా ఇస్తారంటూ ధ్వజమెత్తారు. శుక్రవారం నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. సుమారు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దళితులు మాట్లాడుతూ.. తమ గ్రామంలో పేద దళితులు చాలా కుటుంబాలు ఉన్నాయని, జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నాయన్నారు. తమ ఇండ్లలో తినేందుకు సరిగ్గా బువ్వలేదని, ప్రభుత్వం నిబంధనలను బ్రేక్ చేస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీకి చెందిన దళితులు, సన్నిహితులకు కాకుండా పేద దళితులందరికీ దళితబంధు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆందోళన కారులను సముదాయించే ప్రయత్నం చేయగా.. మహిళలు ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. అనర్హులను ఎలా ఎంపిక చేస్తారని, పాత జాబితాను తొలగించి అర్హులైన వారందరికీ దళితబంధు వర్తింపచేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అర్హులు, అనర్హులు ఎవరిని తెలుసుకున్న తర్వాతే దళితబంధు ఇస్తామని హామీనిచ్చారు. అంతకుముందు ఇరువైపులా భారీగా ట్రాఫిక్‌జామ్ అయ్యింది. దీంతో గ్రామస్థులు శాంతించి ధర్నా విరమించారు. భైంసా రూరల్ పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.





## అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేయాలి

**- ఏఎస్పీ కిరణ్ ఖారే**

లోకేశ్వరం, ప్రభాతవార్త :

అమరులైన పోలీసు త్యాగాలు మరువలేమని, వారి ఆశయాల సాధనకు కృషిచేద్దామని భైంసా ఏఎస్పీ కిరణ్ ఖారే అన్నారు. మండల కేంద్రమైన లోకేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం భైంసా ఏఎస్పీ కిరణ్ ఖారే ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా విధి నిర్వహణలో నక్సలైట్ల చేతిలో అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ కిరణ్‌ఖారే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నక్సలైట్ల చేతిలో అసువులుబాసిన పోలీసు త్యాగాలు మరువలేనివని, ఎస్సై సాయికుమార్ తండ్రిగారైన గాజంగి శేషయ్యను లక్ష్యంగా పెట్టుకున్న సికాస 1998 మే 28న బెల్లంపల్లి కూరగాయల మార్కెట్‌లో హతమార్చిందని అప్పటి నుంచి తల్లి శోభ ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సాయికుమార్‌ను ఉన్నత చదువులు చదివించే బాధ్యతలు తీసుకుని తండ్రి లేనిలోటు తెలియకుండా పెంచి ఎస్సై ఉద్యోగంలో చూడాలన్న ఆకాంక్షతో చదివించి 2020లో ఎస్సై పొందేలా ప్రోత్సహించారని ఆమె తెగువకు మనోధైర్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ.. తన తండ్రి భౌతికంగా మా మధ్య లేకున్నా ఆయన ఆశయాలు తనను వెంటాడుతూనే ఉంటాయని, తాను ఈ స్థాయిలో ఉండడానికి తల్లి ప్రోత్సాహమే ప్రధాన కారణమని, తదితర విషయాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు వినోద్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, ఆయా మండలాల ఎస్సైలు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలు, త్యాగాలను గౌరవించుకోవడం మన బాధ్యత

## - జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

పోలీసులు అందిస్తున్న సేవలు, చేసిన త్యాగాలను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. శుక్రవారం జిల్లాలోని గుడిపేట 13వ పటాలములో నిర్వహించిన 63వ పోలీసు అమరవీరుల దినోత్సవ కార్యక్రమానికి హాజరై పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అక్టోబర్ 21, 1959లో 30 మంది జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ చేసిన దాడిలో 10 మంది జవాన్లను కోల్పోయామని, నాటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందని తెలిపారు. విచ్ఛిన్నకర, అసాంఘీక శక్తులతో అనుక్షణం పోరాటాలతో పోలీసులు ప్రమాదకర విధులు నిర్వహిస్తారని సమయం ప్రాంతం ఆలోచించకుండా సంఘటన జరిగితే ముందుంటారని తెలిపారు. పోలీసులు త్యాగం చేయని రోజు ఉండదని పండుగలు సంబరాలతో సంబంధం లేకుండా ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా అవిశ్రాంతంగా పనిచేస్తారని తెలిపారు. వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాల సంక్షేమంతో పాటు మానసిక బలాన్ని అందించడం మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ఎం. రామకృష్ణ, అధనపు కమాండెంట్ ఎం.ఐ. సురేష్, సహాయ కమాండెంట్ రఘునాథ్ చౌహాన్, యూనిట్ మెడికల్ అధికారి డా॥ సంతోష్, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బి.పి సుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

జన్నారం, ప్రభాతవార్త :

జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామంలోని పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాదాపు 150 మందికి బిపి మరియు సుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. బిపి మరియు షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి సమస్య ఉన్న వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. అదే విధంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్యాల బాబు మాట్లాడుతూ... పేద కుటుంబాలకు సహాయ కార్యక్రమాలు చేపట్టడానికి లయన్స్ క్లబ్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని, సమస్య ఉన్నవారు లయన్స్ క్లబ్‌కు తెలియచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామెర ప్రేమ్‌సాగర్, కోశాధికారి సైండ్ల మల్లేష్, ఉపాధ్యక్షుడు తోట లచ్చన్న, జిల్లా చైర్‌పర్సన్‌లు అనుముల రాజన్న, నెమరుకొమ్ముల అంజిత్‌రావు, ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, సభ్యులు కంప సుధీర్‌కుమార్, రాజేందర్, గోపి, గ్రామ సర్పంచ్ ఇందనపల్లి భాగ్యల, ఉప సర్పంచ్ జాడి రాజేశ్వర్, గ్రామ పెద్దలు రామచంద్రారెడ్డి, కమలాకర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : ఏసీపీ ఎడ్ల మహేష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

శాంతి భద్రతల పరిరక్షణ, దేశ సరిహద్దు రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం-21 (ఫ్లాగ్‌డే) ను మందమర్రిలో ఘనంగా నిర్వహించారు. మందమర్రి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలోని అమరవీరుల స్థూపం వద్ద బెల్లంపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్, సీఐ ప్రమోద్‌రావు ఇతర పోలీసు అధికారులు నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించార ఏసీపీ గారు మాట్లాడుతూ.. అక్టోబర్ 21 జాతీయ పోలీస్ చరిత్రలో ఎర్రని అక్షరాలతో లిచంచబడిన రోజన్నారు. 62 సంవత్సరాల క్రితం ఈ రోజు భారత సరిహద్దులో పహారా కాస్తున్న మన పోలీసు దళాలపై చైనీయులు దాడి చేశారు. ఈ ప్రదేశాన్ని హార్ట్ స్ప్రింగ్‌గా పిలవబడుతుందని తెలిపారు. ఈ ప్రదేశం లడక్ సమీపంలో అక్షయ చిన్ ప్రాంతంలో 19 అడుగుల ఎత్తులో ఉందని, 1959వ సంవత్సరంలో భారత్-చైనా సరిహద్దుల్లో దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్‌డే దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. ప్రజల క్షేమం సంరక్షణార్థం పోలీస్ వ్యవస్థ ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రమోద్‌రావు, మందమర్రి సర్కిల్ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే ఆదివాసీల అభివృద్ధి

### - ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

తిర్యాని, ప్రభాతవార్త

విద్యతోనే ఆదివాసీల అభివృద్ధి ముడిపడి ఉందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. శుక్రవారం తిర్యాని మండలకేంద్రంలో నిర్వహించిన కుమ్రంభీం వర్థంతికి ఎమ్మెల్యే ఆత్రం సుక్కు ముఖ్య అతిథిగా హజరయ్యారు. ముందుగా ఆదివాసీ సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి కుమ్రంభీం జెండాను ఆవిష్కరించారు. కుమ్రంభీం విగ్రహానికి ప్రజాప్రతినిధిలు, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను పదిలంగా కాపాడుకుంటూ మారుతున్న సమాజానికి అనుగుణంగా పోటీ పడాలన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను చదివించుకోవాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధికోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధివైపు పయణించాలన్నారు. ఆదివాసీల గుస్సాడి పండగను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఒకొక్క బృందానికి పదివేల రూపాయాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆదివాసీలందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిర్యాని ఎంపిపి మర్సుకోల శ్రీదేవి, జెడ్పిటీసీ ఆత్రం చంద్రశేఖర్, కుమ్రంభీం వర్థంతి నిర్వాహణ కమీటీ అధ్యక్షులు శ్రీరాములు, ఆదివాసీ సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల పటేళ్ళు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యం కోసం అందవెల్లి వంతెన పునర్నిర్మాణానికి కృషి

### - కలెక్టర్ రాహుల్‌రాజ్

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి వంతెనన ప్రజల సౌకర్యార్థం పునర్నిర్మాణం కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో ఇంప్యాక్ట్ ఇండియా ఫౌండేషన్ లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో కలిసి సందర్శించారు. అనంతరం అందవెల్లి వంతెన పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న అందవెల్లి వంతెనను పునర్ నిర్మించి ప్రజల సౌకర్యం కోసం రాకపోకలను పునరుద్ధరించేలా పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## పట్నం బస్సు సినిమా చిత్రీకరణ

నిర్మల్ అర్బన్, ప్రభాతవార్త



మండలంలోని బాబాపూర్ రగామ ఆలయం వద్ద శుక్రవారం పట్నం బస్సు సినిమా చిత్రీకరణ షూటింగ్ నిర్వహించారు. భీమవరం టాకీస్, సంధ్యా స్టూడియోస్, బాసర క్రియేషన్ ఆధ్వర్యంలో యండమూరి కథలో అంశాన్ని తీసుకొని ఈ సినిమా చిత్రీకరణ చేస్తున్నట్లు యూనిట్ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా ఎర్ర రవీందర్ పూజ నిర్వహించి చిత్రీకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య చారి, కొట్టే శంకర్, సుధాకర్, జంగిలి, రాజేశ్వర్, లత, గణపతి, సామెర్ల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## స్వచ్ఛతపై వ్యాసరచన పోటీలు

మంచిర్యాల, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవాపథకం మంచిర్యాల జిల్లా కన్వీనర్ డా॥ ఉదారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో స్థానిక వివేకావర్థిని డిగ్రీ, పిజీ కళాశాలలో వాటంటీర్స్‌కి స్వచ్ఛతపైన వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలకు ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ కో-ఆర్డినేటర్ డా॥ ఈసం నారాయణ విచ్చేసి వాలంటీర్స్‌కి స్వచ్ఛతపైన అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ని నివారించడం, స్వచ్ఛతపైన ప్రతి వాలంటీర్ ఈ అక్టోబర్ మాసంలో ప్లాస్టిక్‌ని సేకరించాలని, వినూత్నంగా స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్స్‌కి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి దివ్య బి.కాం, మూడవ సంవత్సరం, ద్వితీయ బహుమతి రఫత్ బిఎస్సీ రెండవ సంవత్సరం, తృతీయ బహుమతి రష్మిక బిఎస్సీ మొదటి సంవత్సరం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆర్. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అద్యాపకులు షరీనా, తిరుపతి, సమీర్‌లు 48 వాలంటీర్స్‌లు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా వైష్ణవి మహిళా డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్‌డే

లక్షెట్టిపేట, ప్రభాతవార్త :



లక్షెట్టిపేట పట్టణంలోని స్థానిక ఎస్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో వైష్ణవి డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆకుల కిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రమేష్ చంద్, చక్రపాణి, వెంకటేష్, అభినయ్, దండెపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శోభారాణి, లింగాపూర్ మోడల్ కాలేజ్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర జూనియర్ కాలేజ్ శ్రీపద్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ జడ్‌పిఎస్ఎస్‌లో గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ కమిటీ ఏర్పాటు

జన్నారం, ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కిష్టాపూర్ జడ్‌పిఎస్ఎస్‌లో గర్ల్‌చైల్డ్ ఎంపవర్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేసినట్లు పాఠశాల హెచ్‌ఎం జాడి మురళి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెడ్ కానిస్టేబుల్ జె. లింగన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మాయిలు ఎదుర్కొనే పరిస్థితులు, వాటిని ఎదుర్కొనే విధానం గురించి వివరంగా చెప్పారు. అమ్మాయిలు ధైర్యంగా ఉండాలని కలిసికట్టుగా ఉండాలని, ఏదైనా సమస్యలుంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులకు సంభవించే ఆరోగ్య సమస్యలను వివరిస్తూ అమ్మాయిలకున్న సమస్యలు అడిగి వాటికి పరిష్కార మార్గాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గర్ల్ ఫ్రెండ్లీ టీచర్ అరుణ, మణెమ్మ, ఆరోగ్య కార్యకర్తలు దీవెన, ఉపాధ్యాయులు గోవర్తనచారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# మెగా రక్తదాన శిబిరానికి విశేషస్పందన

★ ఆరోగ్యంగా ఉన్న ప్రతీ వ్యక్తి రక్తదానం చేయాలి ★ జిల్లా ఎస్పి సురేష్‌కుమార్

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాగజ్‌నగర్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్ పాల్గొని ఈ శిబిరాన్ని రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతీ వ్యక్తి రక్తదానం చేయాలని దీని వల్ల అత్యవసర పరిస్థితుల్లో, ఆపదలో ఉన్న వ్యక్తుల ప్రాణాలు కాపాడిన వ్యక్తి అవుతారని అన్నారు. పోలీసు అమరవీరులు సమాజం, దేశం కోసం రేపటి తరాల భవిష్యత్ కోసం ప్రాణత్యాగాలు చేసిన వారిని మరువలేనివని వారి త్యాగాలను నిత్యం స్మరించుకోవాని ఈ సందర్భంగా అన్నారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన యువకులకు ప్రతీ ఒక్కరికి పోలీసుశాఖ తరపున అభినందనలు



తెలుపుతూ అనంతరం టౌన్ సీఐ కంప రవీందర్, రూరల్ సీఐ నాగరాజుతో పాటు రక్తదానం చేసిన వారికి వారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు, జ్యూస్‌లు అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో వంద మందికి పైగా యువకులు రక్తదానం చేసినట్లు టౌన్‌సీఐ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐలు సాగర్, రాజ్యలక్ష్మి,రూరల్ ఎస్ఐ సోనియా, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## పని ఒత్తిడితో ఆశా కార్యకర్త మృతి

ముథోల్, ప్రభాతవార్త

ముథోల్ మండలం వడ్తాల్ గ్రామానికి చెందిన బండారి లావణ్య అనే ఆశ కార్యకర్తల ఎడ్బిడ్ గ్రామ ఆరోగ్య ఉప కేంద్రంలో విధులు నిర్వహిస్తుంది. విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం వడ్తాల్ గ్రామంలో ఫైలేరియా వ్యాధి నివారణ మాత్రలు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నది. ఈ సందర్భంగా ఒక్కసారిగా వాంతులు రావడంతో ఆరోగ్యం క్షీణించి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. గమనించిన స్థానికులు వెంటనే భర్తకు సమాచారం ఇచ్చారు. భర్త, స్థానికుల సహాయంతో హుటాహుటిన చికిత్స నిమిత్తం నిజామాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చికిత్స పొందుతూ లావణ్య మృతి చెందినట్లు తెలిపారు. ఆమె మృతి పట్ల ఆశా కర్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుంచి ఆశా కార్యకర్తలకు అధికారుల వేధింపులు, పని ఒత్తిడే కారణమని ఆరోపించారు. పని ఒత్తిడి కారణంగా తాము అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలికి ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. మృతురాలికి భర్త బండారి నారాయణ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## డిగ్రీలో చేరడానికి ప్రత్యేక అవకాశం

- ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

ఇంటర్ ఉత్తీర్ణులై ఇప్పటి వరకు డిగ్రీ చేరని విద్యార్థులకు ప్రభుత్వం మరోసారి ప్రత్యేక అవకాశం కల్పించినట్లు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు దోస్త్‌లో నమోదు చేసుకోని విద్యార్థులు, దోస్తులో నమోదు చేసుకున్నప్పటికి సీటు పొందని విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇందుకు గాను ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు దోస్త్‌లో నమోదు చేసుకోవడం ద్వారా డిగ్రీలో చేరడానికి చివరి అవకాశం కల్పించడం జరిగుతుందని వారన్నారు. ఇతర వివరాలకు విద్యార్థులు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ కేంద్రంలో లేదా 7013607011, 9440194179 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఘనంగా కుమ్రం భీం వర్ధంతి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

ఆదివాసి ఆరాధ్యదైవమైన కుమ్రం భీం వర్ధంతిని ఆసిఫాబాద్ మండలంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఆసిఫాబాద్ మండలం రౌటసంకెపల్లి గ్రామంలో కుమ్రం భీం, ఎండ్ల కొండు వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఏఎస్పి అచ్చేశ్వర్‌రావు ఆదివాసిల సంప్రదాయ, సంస్కృతి ఉట్టిపడేలా వర్ధంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్రం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడి అశువులు బాసిన కుమ్రం భీంను స్పూర్తిగా తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, స్థానిక సర్పంచ్ విమల, కిష్టయ్య, ఎంపిటిసి సుశీల, ఐటిడిఏ డైరెక్టర్ ఆత్రం లక్ష్మణ్, ఆదివాసి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దేటి రమేష్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం ఎంపిపిఎస్ చింతగూడ పాఠశాలలో చదువుతున్న సుమారు 230 మంది విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా చింతగూడ మాజీ ఎంపిటిసి నికూరే నాగేందర్ మాట్లాడుతూ దేటి రమేష్‌బాబు తన జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణిచేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీష్, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ సంగీత, ఎంపీపీఎస్ చింతగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు తలండి లక్ష్మణ్, నాగమణి, విద్యావాలంటీర్లు భాగ్యలక్ష్మి, కవిత, సంకీర్తన, ప్రసవంతి,ఇర్షాద్ బలాలా టీమ్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

బాసర, ప్రభాతవార్త

బాసర స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కళ్యాలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను తహసీల్దార్ నారాయణ ఆధ్వర్యంలో పంపిణి జరిగింది. ఈ సందర్భంగా స్థానిక టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోర్వాశ్యామ్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు గొప్ప వరం లాంటిందని, కొండంత భరోసా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాసర సర్పంచ్ లక్ష్మణ్‌రావు, వైస్ ఎంపిపి నర్సింగరావు, ఉప సర్పంచ్ ఫసియోద్దీనన, సీనియర్ నాయకులు సాంవ్లి రమేష్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీ, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

జైనూర్,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెరళా గ్రామర్ పాఠశాలలో శనివారం ఎస్ఐ మధుకర్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని, మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా కేంద్రంలో పోలీసు శాఖ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో పౌరుడి పాత్ర అను అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి షేక్ అచల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



# శాంతియుత సమాజం శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయం

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**





**చందుర్తి, ప్రభాతవార్త :** శాంతియుత సమాజం, శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల ధ్యేయమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో గల అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్పూర్తిగా నిలుస్తుందన్నారు. ప్రజల అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీసు వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లో పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాల్లో కూడా అభివృది ్ధ సాధ్యమవుతుందన్నారు. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు జాతీయ ఐక్యత కోసం ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇది అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ అక్టోబర్ 21, 1959 సంవత్సరంలో సిఆర్పిఎఫ్ ఎస్ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు కలిసి లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ దాడిచేసి 10 మందిని హతమార్చినదన్నారు. అప్పటి నుండి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా ప్రభుత్వం పాటిస్తుందన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను గత సంవత్సరం నుండి పోలీసు ఫ్లాగ్ డేగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనమన్నారు. ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం, అభివృద్ధి. పోలీసు శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడు కార్యదీక్షతో, సేవాతత్పరతతో పనిచేస్తుందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతిఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీసు ఫ్లాగ్ డేను ఘనంగా నిర్వహిస్తోందన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31 వ తేదీ జాతీయ ఐక్యత దినోత్సవం వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల్లో 264 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని వారికి ఆర్థికపరమైన ప్రయోజనాలను సర్వస్వం లభింపచేయడం, ఆయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 8 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని అన్నారు. వారి త్యాగఫలం వల్లే గత 20 సంవత్సరాల కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా అమరులైన కుటుంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులు హాజరై నివాళులర్పించారు. కలెక్టర్, ఎస్పీలు త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు విశ్వప్రసాద్, రవి కుమార్, ఆర్ఐలు రజనికాంత్, యాదగిరి, సిఐలు శ్రీలత, వెంకటేష్, భన్సీలాల్, అనిల్ కుమార్, ఉపేందర్, మొగిలి, సర్వర్, నవీన్ కుమార్, లింగమూర్తి, జిల్లాలోని ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, పాలు, కోడిగుడ్లు తదితర వాటి వివరాలను అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పద్మను అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో తయారు చేసిన వంటలను పరిశీలించారు. అలాగే గ్రామంలో వడ్డెర కాలనీవాసులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని స్థానిక సర్పంచ్ చిలుక అంజిబాబు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మరుగుదొడ్లు మూతశ్రాలలు నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అడిగిన వెంటనే మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మాణానికి చొరవ చూపిన కలెక్టర్‌కు సర్పంచ్ అంజిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# జలశక్తి అభియాన్ పనులు భేష్

**- నీతి అయోగ్ డిప్యూటి సెక్రటరీ షోయెబ్ అహ్మద్ కలాల్**



**ప్రభాతవార్త,గంగాధర:** జిల్లా గ్రామీణా అభివృద్ధి సంస్థ ద్వారా చేపడుతున్న జలశక్తి అభియాన్‌పనులు,బాగున్నాయని నీతి అయోగ్ డిప్యూటి సెక్రటరీ షోయెబ్ అహ్మద్ కలాల్ అన్నారు. గంగాధర మండలంలోని ర్యాలపల్లి గ్రామంలో శుక్రవారం నీతి అయోగ్ పనులు పరిశీలించారు. గ్రామంలో మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలుకారు.బృహత్తరమైన పల్లె ప్రకృతివనం పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. కమ్యూనిటి సోక్‌సిటి, పరిశీలించారు. తదుపరి పెద్దబోరుబావి నిర్మాణం చేసిన అమృతసరోవర్‌పనులు పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. వర్షపు నీరు వృదా చేయకుండా ఊట కుంట నిర్మాణం చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతున్నాయని అధికారులు తెలిపారు.గ్రామ సమీపంలోని గుట్టకు ఖండిత కందకాల పనులు పరిశీలించారు. గ్రామ అభివృద్ధిలో బాగస్వాములైనా అధికారులను ప్రజాప్రనిద/ లను ప్రత్యేకంగా అబినందించారు. ఈకార్యక్రమంలో నీతి అయోగ్ డిప్యూటి డైరెక్టర్ రాకేష్‌శర్మ,సెంట్రట్ వాటర్ కమీషనర్ శ్రీలత రెడ్డి, డిఆర్‌డివో సంధ్యారాణి, అదనపు డిఆర్‌డివో పి. క్రిష్ణ,అసిస్టంట్ ఎపివో శ్రీధర్‌రెడ్డి, ఎస్ఆర్‌సివో, మండల అభివృద్ధి అధికారి వై. బాస్కర్‌రావు, గ్రామ సర్పంచ్ ఎంపిటిసిలు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసుల్లో శిక్షల శాతం పెంచాలి.. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

**- కోర్టు తీర్పులలో శిక్షల శాతం పెరిగేలా కృషి చేసిన పిపిలను అభినందించిన ఎస్పీ**

**- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస ప్రోత్సాహకాలు**

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీసు అధికారులంతా సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులపై పోలీసు అధికారులు తీసుకొన్న ప్రత్యేక చొరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స ్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఫోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కోర్టులో నేరస్తులకు శిక్షపడటం బాధితులకు న్యాయం చేయడం ద్వారా బాధితులకు పోలీసులు, కోర్టులపై నమ్మకం, గౌరవం పెరుగుతుందని, ముఖ్యంగా కోర్టులో కేసులు వీగిపోకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్ చూడాల్సి ఉంటుందని, బాధిత కుటుంబాలకు న్యాయం అందించే విషయంలో పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివిధ తరహా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేందుకు గాను కోర్టులో సమర్పించాల్సిన సాక్ష్యాధారాలపై పోలీసు అధికారులకు వున్న సందేహాలకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మి ప్రసాద్ అసిస్టెంట్ సెషన్ కోర్టు సిరిసిల్ల వివరణ ఇచ్చారు. అనంతరం జిల్లా పరిధిలోని పలు కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడటంలో వాదనలు వినిపించడంలో ప్రతిభ కనబరిచిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మి ప్రసాద్, టిపిపి నర్సింగరావు, ఏపిపి విక్రాంత్, ఏజీపీ సదానందంలను మెమోంటోస్ అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు విశ్వప్రసాద్, రవికుమార్, సీఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మొగిలి, వెంకటేష్, భన్సీలాల్, శ్రీలత, సర్వర్, నవీన్ కుమార్, ఆర్ఐలు రజనీకాంత్, యాదగిరి, ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఇంట్లో అయోడైజ్డ్ ఉప్పు వాడాలి

**- పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి ఇంట్లో అయోడైజ్డ్ ఉప్పు వాడాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ అయోడిన్‌లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ పురుషోత్తం, ఎన్‌టిఈపి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఓడిటిటి డాక్టర్ సంపత్, జిల్లా వైద్య సిబ్బంది రాజేశం, రాజేష్, ఎన్‌సిడి కో ఆర్డినేటర్, టిబి కో ఆర్డినేటర్ వీరగోని శ్రీనివాస్, పిహెచ్‌ఎన్ జ్యోతి, స్థానిక ఆరోగ్య సిబ్బంది, ఆశాలు తదితరులున్నారు.

